గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 146, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, సోమవారం - 01- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## జులై 1 తర్వాత దేశంలో కొత్త చట్టాలు

### నూతన క్రిమినల్ చట్టాల అమలును వాయిదా వేయాలి: పీయూసీఎల్

న్యూఢిల్లీ : చట్టాలు ఎవరికి చుట్టాలు కావు అనే చెప్పే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వం తీరు ఉంది. తాతల కాలం నాటి చట్టాలకు కాలం చెల్లిందనే ప్రయత్నం చేస్తుంది.భారతదేశంలో బ్రిటీష్ కాలం నాటి ఐపీసీ శిక్షాస్మృతిని తొలగించి, నూతన క్రిమినల్ చట్టాలను తీసుకురావాలని కేంద్రం సన్నద్ధమవుతున్న సంగతి తెలిసిందే. జులై 1 తర్వాత దేశంలో కొత్త చట్టాలు అమలు కానున్నాయి. ఇప్పటివరకు ఉన్న ఇండియన్ మిగతా..2లో

## అమరావతిలో ప్రభుత్వ భవనాలకు 1575 ఎకరాలు నోటిఫై, సీఆర్డీఏ గెజిట్ జారీ

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి కేంద్రంగా కార్యకలాపాలు స్పీడందుకున్నాయి. తాజాగా అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు సీఆర్డీఏ 1575 ఎకరాల ప్రాంతాన్ని నోటిఫై చేసింది. సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం జోనింగ్ నిబంధనల ప్రకారం నోటిఫై చేసి బహిరంగ ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వ భవనాల కోసం రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమరాజుపాలెం మిగతా..2లో

## నేడు స్వయంగా పెన్షన్ ఇవ్వనున్న చంద్రబాబు!

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎపిలో జులై 1న లబ్దిదారులకు పెన్షన్ పంపిణీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.దేశ చరిత్రలో ఇంతవరకు జరగని సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోతోంది.ఈ నేపథ్యంలో తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షన్ లబ్ధిదారుల ఇళ్ళకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# బెజవాడలో కాంగ్రెస్ భారీ ఏర్పాట్లు

- జూలై 8వ వైఎస్ఆర్ 75వ జయంతి
- జూలై 8న విజయవాడకు సోనియా, రాహుల్ ?
- భారీగా వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు వేడుకలు
- వైసీపీ ఓటు బ్యాంక్ కాంగ్రెస్ ఓటు బ్యాంకే
- పలువురు వైసీపీ నేతల చేరికలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు విభిన్నమైన వ్యూహాలతో తెర ముందుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. వైఎస్ఆర్ ఇమేజ్‌తోనే మళ్లీ జవసత్వాలు పొందేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఇప్పటికే వైఎస్ఆర్ కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీకి ఏపీ చీఫ్ గా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో ముస్లిం, దళిత ఓట్లను కాంగ్రెస్ పార్టీ బాగానే సంపాదించింది. ఈ క్రమంలో పాత ఓటు బ్యాంకును వెనక్కి తెప్పించుకునేందుకు అతి పెద్ద ఆయుధం వైఎస్ఆర్ ఇమేజేనని నమ్ముతోంది. వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఆయనపై ముస్లిం, దళిత వర్గాలు నమ్మకం కోల్పోయే పరిస్థితి రావడాన్ని అడ్వాంటేజ్ గా తీసుకునేందుకు సిద్ధమయ్యారు. వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు.వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి అరవై ఒక్క ఏళ్ల వయసులో అకాల మరణం పొందారు. ఆయన పుట్టిన రోజు జూలై 8. ఈ ఏడాది ఆయనకు 75వ ఏడు. ఆయన లేనందున ఆయన సంస్మరణగా పుట్టిన రోజు వేడుకల్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణలో సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో హైదరాబాద్ లోనూ ఓ సారి సంస్మరణ ఏర్పాటు చేశారు. చాలా మంది వెళ్లారు కానీ.. వైసీపీ నుంచి ఒక్కరు కూడా వెళ్లలేదు. ఇప్పుడు సొంతంగా విజయవాడలో నిర్వహించాలని అనుకుంటున్నారు. దీనికి సంబందించిన ఏర్పాట్లపై ఓ క్లారిటీకి వచ్చారు. వైఎస్ఆర్‌కు తానే నిజమైన వారసురాలిగా గుర్తింపు పొందేందుకు.. కాంగ్రెస్ అంటే వైఎస్ఆర్.. వైఎస్ఆర్ అంటే కాంగ్రెస్ అని ప్రజలకు తెలియచేసేలా 75వ జయంతి వేడుకల్ని నిర్వహించాలని అనుకుంటున్నారు. పార్టీ హైకమాండ్ నుంచి ఇందు కోసం అనుమతి తీసుకున్నారు. ఇటీవలి ఢిల్లీ పర్యటనలో ఈ విషయంలో చర్చించినట్లుగా తెలుస్తోంది. జూలై ఎనిమిదో తేదీన విజయవాడలో భారీ సంస్మరణ కార్యక్రమం పెడతామని సోనియా, రాహుల్ గాందీ రావాలని షర్మిల కోరినట్లుగా తెలుస్తోంది. ఏపీలో రాజకీయ పరిస్థితుల్ని అంచనా వేసిన హైకమాండ్ షర్మిలను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మిగతా..2లో



వైఎస్ఆర్ ఇమేజ్‌తోనే మళ్లీ జవసత్వాలు పొందేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఆయనపై ముస్లిం, దళిత వర్గాలు నమ్మకం కోల్పోయే పరిస్థితి రావడాన్ని అడ్వాంటేజ్ గా తీసుకునేందుకు సిద్ధమయ్యారు.విజయవాడ కేంద్రంగా వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు.ఆయన లేనందున ఆయన సంస్మరణగా పుట్టిన రోజు వేడుకల్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. జూలై ఎనిమిదో తేదీన విజయవాడలో భారీ సంస్మరణ కార్యక్రమం పెడతామని సోనియా, రాహుల్ గాందీ రావాలని షర్మిల కోరినట్లుగా తెలుస్తోంది. ఏపీలో రాజకీయ పరిస్థితుల్ని అంచనా వేసిన హైకమాండ్ షర్మిలను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

## 'నీట్-యూజీ' కేసులో దర్యాప్తు వేగవంతం

జార్ఖండ్‌లో హిందీ పత్రిక జర్నలిస్టు అరెస్టు

## ఉత్తరాదిన కుండపోత వర్షాలు

### రానున్న ఐదు రోజులపాటు వర్షసూచన

### ఢిల్లీలో 11కు చేరుకున్న మృతుల సంఖ్య



న్యూఢిల్లీ: ఉత్తర భారతదేశంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో భీకర వర్షం కురిసింది. ఉత్తరాదిన రానున్న ఐదు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీలో వర్షాల ధాటికి మరణించిన వారి సంఖ్య 11కు చేరుకుంది. వసంత్ విహార్ ప్రాంతంలో కూలిపోయిన ఓ భవనం కింద చిక్కుకున్న ముగ్గురు కార్మికుల మృతదేహాలను

## ఇది నిజమైతే.. తిరుమలకు గేమ్ ఛేంజర్ అవుతుంది..!



విజయవాడ : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ పదవి దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నామినేటెడ్ పదవి. బోర్డులో చోటు కోసం దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులపై ఒత్తిడి తీసుకురావడం చూస్తున్నాం. చాలా సంవత్సరాలలో, బోర్డు రాజకీయ శరణార్థుల శిబిరంగా మారింది. అయితే ఈసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ వ్యవహారాలను సీరియస్‌గా తీసుకున్నారు. తన ప్రమాణ స్వీకారోత్సవం ముగిసిన వెంటనే, తిరుమల నుంచే వ్యవస్థల ప్రక్షాళన ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. అందుకనుగుణంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఈఓ పుణ్యక్షేత్రంలో చక్కగా విధులు నిర్వహిస్తున్నారు.

# స్కిల్ సెన్సస్ -డోర్-టు-డోర్ సర్వే

- గ్రామ, వార్డు పంచాయతీల సిబ్బందితో సర్వే
- అధికారులు కుటుంబ సభ్యులు
- వారి నైపుణ్యాలు, విద్యార్హతలు
- ప్రజల నైపుణ్యాలను అంచనా
- ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహణ
- కంపెనీల అవసరాలు,వాటి ఉద్యోగ అవసరాలు
- ప్రత్యేక యాప్‌ను కూడా అభివృద్ధి రేడీ
- దాదాపు 15 లక్షల మంది నిరుద్యోగ యువత
- భారతదేశంలోనే తొలిసారిగా చంద్రబాబు నేతృత్వం




భారతదేశంలోనే తొలిసారిగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్-సెన్సస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.నిరుద్యోగులైతే, వారి నైపుణ్యాలకు సరిపోయే అవకాశాలను కనుగొనడంలో ప్రభుత్వం వారికి సహాయం చేస్తుంది. డేటా సేకరిస్తే వివిధ రంగాల్లో అవసరమైన శిక్షణపై స్పష్టత వస్తుంది. నైపుణ్య శిక్షణ కోసం సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (ఎస్ఎస్‌సి) సహాయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎస్-ఎస్‌సిలు ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ, అగ్రికల్చర్, బ్యూటీ అండ్ వెల్నెస్, ఫుడ్, ఫర్నీచర్, పవర్ వంటి వివిధ రంగాలలో శిక్షణా సౌకర్యాలను కలిగి ఉన్నాయి.

వివరాలు 2లో..

# ఫలితాలు ప్రధానికి నైతిక ఓటమే

### దేశాభివృద్ధి చేయకున్నా ప్రధానిగా కొనసాగుతున్నారు

### మోదీపై సోనియా గాంధీ ఫైర్

న్యూఢిల్లీ: ఎన్‌డీఏ కూటమికి మెజారిటీ తగ్గిస్తూ తాజా లోక్‌సభ ఎన్నికల్లో వెలువడిన ప్రజాతీర్పు ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ, నైతిక ఓటమికి నిదర్శనమని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ విమర్శించారు. ఒక జాతీయ పత్రికలో రాసిన సంపాదకీయంలో మోదీ, ఎన్‌డీఏ ప్రభుత్వంపై సోనియా విమర్శలు సంధించారు. " ఎన్నికల ప్రచారంవేళ తానొక దైవాంశ సంభూతుడిని అన్నట్లు స్వయంగా ప్రకటించుకుని 400 సీట్ల ఖాయమని భ్రమలో గడిపిన ప్రధాని మోదీకి జూన్ 4న వెల్లడైన ఫలితాలు ప్రతికూల సంకేతాలు చూపించాయి. విభజన, విద్వేష రాజకీయాలు, మోదీ పరిపాలనా విధానాలను ప్రజలు తిరస్కరిస్తున్నట్లు నాటి ఫలితాల్లో వెల్లడైంది. ఏకాభిప్రాయం ఉండాలని మోదీ వల్లెవేస్తారుగానీ ఆచరణలో అవేం ఉండవు. స్పీకర్ ఎన్నికలు ఇందుకు తార్కాణం. డెప్యూటీ స్పీకర్ పదవి విషయంలో విపక్షాల సహేతుక విజ్ఞాపనను పట్టించుకుంటే స్పీకర్ ఎన్నిక విషయంలో ప్రభుత్వానికి మేం సంపూర్ణ మద్దతు ఇస్తామని 'ఇండియా' కూటమి స్పష్టంచేసింది. అయినాసరే మోదీ వైఖరి మారలేదు. మిగతా..2లో

# మోడీ గొంతులో బీహారీ వెలక్కాయ!

### ప్రత్యేక హోదా డిమాండ్ చంద్రబాబు ఏమీలేదు..?

న్యూఢిల్లీ : ఇప్పుడు చంద్రబాబు నుంచి మోడీకి ప్రత్యేక హోదా డిమాండ్ ఏమీ లేదు.గొంతులో వెలక్కాయ ఇరుక్కుపోతే ఎలా వుంటుందో ప్రాక్టికల్‌గా తెలియకపోవచ్చుగానీ, ఊహించగలం. గొంతులో ఇరుక్కున్న వెలక్కాయని మింగలేం, కక్కలేం. అది అలా గొంతుకు అడ్డంగా పడి వుంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గొంతులో కూడా వెలక్కాయ ఇరుక్కుంది. వెలక్కాయ అంటే, నిజం వెలక్కాయ అనుకునేరు. సింబాలిక్ వెలక్కాయ.. బీహారీ వెలక్కాయ.. ఆ బీహారీ వెలక్కాయ పేరు నితీష్ కుమార్.గతంలో చంద్రబాబు నాయుడికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎక్కడ విరోధం ఏర్పడిందో అందరికీ తెలిసిందే. ఈయనేమో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా కావాలని అడుగుతారు. ఆయనేమో ఇవ్వనంటారు.. మిగతా..2లో

## జులై 1 తర్వాత దేశంలో కొత్త చట్టాలు

మొదటి పేజి తరువాయి

పీనల్ కోడ్ (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ (బీఎస్ఏ) అమలు కానున్నాయి.అయితే, నూతన క్రిమినల్ చట్టాల అమలును వాయిదా వేయాలని పీయూసీఎల్ (పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్) కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కు లేఖ రాసింది. కొత్త చట్టాల తీరుతెన్నులు, కొత్త చట్టాల అసవరం, కొత్త చట్టాలు ప్రవేశపెట్టడానికి గల అవకాశాలు తదితర అంశాలపై ముందు జాతీయ స్థాయిలో చర్చ జరగాలని పీయూసీఎల్ తన లేఖలో పేర్కొంది.ఎంతో విస్తృతంగా చర్చించి ఈ చట్టాలను తీసుకువచ్చామని, సభలో చర్చల సందర్భంగా అనేకమంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశామని న్యాయ శాఖ మంత్రి ఇటీవల చెప్పారని... అయితే, విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ఆ చట్టాలపై వివరణాత్మక చర్చ జరగలేదన్న విషయాన్ని ఎత్తిచూపుతోందని పీయూసీఎల్ తన లేఖలో ప్రస్తావించింది. పైగా, క్రిమినల్ న్యాయవాదులు, న్యాయ వ్యవస్థలు, న్యాయాధికారులు, సాధారణ పౌరుల నుంచి అభిప్రాయాలను స్వీకరించలేదన్న విషయం కూడా అర్థమవుతోందని పేర్కొంది.

## అమరావతిలో ప్రభుత్వ భవనాలకు 1575 ఎకరాలు నోటిఫై, సీఆర్డీఏ గెజిట్ జారీ

మొదటి పేజి తరువాయి

గ్రామాల్లో ఉన్న ప్రాంతాన్ని నోటిఫై చేస్తూ సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.అమరావతి రాజధాని పనులు జోరందుకున్నాయి. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణకు రైతులతో సీఆర్డీఏ అధికారులు సమావేశం ఏర్పాటుచేశారు. తాడేపల్లి మండలం ఉండవల్లిలో ఏర్పాటు చేసిన సీఆర్డీఏ సమావేశంలో కొంత గందరగోళం నెలకొంది. ఈ సమావేశంపై చాలామందికి సమాచారం అందలేదని రైతులు ఆరోపించారు. భూసర్వేపై రైతులు రెండుగా చీలి అధికారులతో గొడవపడ్డారు. అలాగే భూములకు పరిహారం విషయంలో రైతుల మధ్య భిన్నాభిప్రాయాలు రావడంతో సీఆర్డీఏ సమావేశాన్ని ఆదివారానికి వాయిదా వేసింది. కొంతమంది రైతులు గజానికి 50 వేలు పరిహారం అడుగుతుండగా, మరి కొంతమంది అభివృద్ధికి సహకరిస్తామని అంటున్నారు. పరిహారం కోరుతున్న రైతులు గత ఐదేళ్లుగా ఏంమాట్లాడకుండా ఇప్పుడు అడ్డుతగలడం సరికాదని మరికొంత మంది హితవు పలుకుతున్నారు. మళ్లీ పూర్తిస్థాయిలో భూముల సర్వే చేయాలని కొంత మంది రైతులు సమావేశం నుంచి బయటకు వచ్చేశారు. దీంతో మరోసారి సమాచారం ఇచ్చి సమావేశం నిర్వహిస్తామని సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ విశ్వేశ్వరనాయుడు తెలిపారు. సీడ్ యాక్సెడ్ రోడ్డు విస్తరణకు సహకరిస్తే భూసమీకరణలో తీసుకుంటామని, లేకపోతే భూసేకరణ కింద పరిహారం చెల్లించి భూములు తీసుకుంటామని సీఆర్డీఏ అధికారులు చెప్పారు.రాజధాని ప్రాంతంలో నిర్మాణాలను మొదలుపెట్టేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు సీఆర్డీఏకు నూతన కమిషనర్‌ను నియమించింది. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఎండీగా రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీ పార్థసారథిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మీ పార్థసారథి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏడీసీ సీఎండీగా విధులు నిర్వర్తించారు. రాజధాని మాస్టర్ ప్లాన్ సహా అమరావతి అభివృద్ధిపై ఆమెకు అవగాహన ఉంది. దీంతో మరోసారి ఆమెను అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఎండీగా ప్రభుత్వం నియమించింది. అమరావతి నిర్మాణంలో లక్ష్మీ పార్థసారథి సేవల్ని వినియోగించుకునే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## నేడు స్వయంగా పెన్షన్ ఇవ్వనున్న చంద్రబాబు!

మొదటి పేజి తరువాయి

స్వయంగా వెళ్లి పెన్షన్ పంపిణీ చేయనున్నారు, దేశ చరిత్రలో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం ఇదే మొదటిసారి అవబోతోంది. పాత బకాయిలు అన్నీ కలిపి ఏడు వేల రూపాయల పెన్సన్ చంద్రబాబు అందించబోతున్నారు. జూలై 1వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు... సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ పిలుపు ఇచ్చింది.. ఈ మేరకు ఒక ప్రకటన విడుదలయింది. ఆ రోజు మొత్తం నాయకులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పైనే ఉండాలని తెలుగుదేశం పార్టీ పిలుపు ఇచ్చింది.

## మోడీ గొంతులో బీహారీ వెలక్కాయ!

మొదటి పేజి తరువాయి

అక్కడ వీరిద్దరి మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయి. ఐదేళ్ళపాటు కొనసాగాయి. ఆ తర్వాత తాజా ఎన్నికల సందర్భంగా ఇద్దరి మధ్య సఖ్యత కుదిరింది. కలసి పోటీ చేశారు. ఏపీలో విజయం సాధించారు. కేంద్రంలో తక్కువ మెజారిటీ వచ్చిన బీజేపీకి చంద్రబాబు నాయుడు మద్దతు ప్రకటించారు. ఇప్పుడు చంద్రబాబు నుంచి మోడీకి ప్రత్యేక హోదా డిమాండ్ ఏమీ లేదు. ఎందుకంటే, ప్రత్యేక హోదా అనేది ముగిసిపోయిన అధ్యాయం. ప్రత్యేక హోదా అనేది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కి మాత్రమే కాదు.. ఏ రాష్ట్రానికీ ఇచ్చే అవకాశం లేదు. అందుకే ఈ విషయంలో చంద్రబాబు కూడా ఒత్తిడి తెచ్చే ఉద్దేశంలో కూడా ఉన్నట్టు లేరు. అయితే, చంద్రబాబుతోపాటు బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా మోడీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. మోడీ ప్రభుత్వం కేంద్రంలో నిలబడటానికి నితీష్ కుమార్ మద్దతు కూడా కీలకమైనదే. అలాంటి మోడీ వీక్ పాయింట్‌ని పట్టుకున్న నితీష్ కుమార్ ఇప్పుడు బీహార్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలని మోడీని డిమాండ్ చేస్తున్నారు. శనివారం నాడు జనతాదళ్ యునైటెడ్ జాతీయ కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ డిమాండ్ చేశారు. బీహార్‌కి అర్జెంటుగా ప్రత్యేక హోదా ఇవ్వాలి.. అది కుదరదంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలి అని నితీష్ డిమాండ్ చేశారు. అది కూడా కుదరదు అని మోడీ అంటే, మీకు మద్దతు ఇవ్వడం కూడా కుదరదు అని నితీష్ కుమార్ చెబుతారు. దాంతో మోడీ ప్రభుత్వం కూలిపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అందుకే, నితీష్ కుమార్ డిమాండ్‌కి మోడీ ఎస్ చెప్పలేరు.. అలాగని నో అనలేరు. ఎస్ అంటే, దేశంలో అనేక రాష్ట్రాలు మాక్కూడా బీహార్‌కి ఇచ్చిన వరం కావాలని డిమాండ్ చేస్తాయి. నో అంటే, నితీష్ కుమార్ మద్దతు ఉపసంహరిస్తానంటారు.. అందుకే ఇప్పుడు మోడీ గొంతులో నితీష్ కుమార్ వెలక్కాయగా మారారు.

## 'నీట్-యూజీ' కేసులో దర్యాప్తు వేగవంతం

న్యూఢిల్లీ: నీట్-యూజీ అక్రమాల కేసులో సీబీఐ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. శనివారం గుజరాత్‌లోని ఏడు ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. జార్ఖండ్‌లో ఓ హిందీ పత్రిక జర్నలిస్టు జమాలుద్దీన్ అన్సారీని అరెస్ట్ చేశారు. నీట్-యూజీ పేపర్ లీకేజీ కేసులో నిందితులైన హజారీబాగ్‌లోని ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎహసానుల్ హక్, వైస్ ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలామ్‌కు జమాలుద్దీన్ సహకరినట్లు సీబీఐ అధికారులు గుర్తించారు.గుజరాత్‌లోని ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోద్రా జిల్లాల్లో నిందితులకు సంబంధించిన నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న జయ్ జలారామ్ స్కూల్ ప్రిన్సిపాల్ పురుషోత్తమ్, టీచర్ తుషార్, మధ్యవర్తులు వికోర్, అరిఫ్‌లను నాలుగు రోజులపాటు సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ గోద్రా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గోద్రా, ఖేడా జిల్లాల్లో నీట్ పరీక్ష జరిగిన సెంటర్లు జయ్ జలారామ్ సూకల్ యాజమాన్యం ఆధీనంలో ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు.

## ఉత్తరాదిన కుండపోత వర్షాలు

న్యూఢిల్లీ: ఉత్తర భారతదేశంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో భీకర వర్షం కురిసింది. ఉత్తరాదిన రానున్న ఐదు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీలో వర్షాల ధాటికి మరణించిన వారి సంఖ్య 11కు చేరుకుంది. వసంత్ విహార్ ప్రాంతంలో కూలిపోయిన ఓ భవనం కింద చిక్కుకున్న ముగ్గురు కార్మికుల మృతదేహాలను శనివారం వెలికి తీశారు. నగరంలో వరుసగా రెండో రోజూ భారీగా వర్షపాతం నమోదైంది. శనివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సఫ్దర్‌జంగ్ వాతావరణ కేంద్రంలో 8.9 మిల్లీమీటర్లు, లోధీ రోడ్డులో 12.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నగరంలో 35.6 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయ్యింది. హిమాచల్ ప్రదేశ్‌లో అరెంజ్ అలర్ట్ జారీ చేశారు. కాంగ్రా, కులూ, సోలన్ జిల్లాలో పలు రహదారులను మూసివేశారు. రాష్ట్రంలో ధరంపూర్‌లో గత 24 గంటల్లో 62.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉత్తరాఖండ్, రాజస్తాన్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి వర్షాలు కురుస్తున్నాయి.

## బెజవాడలో కాంగ్రెస్ భారీ ఏర్పాట్లు

మొదటి పేజి తరువాయి

దాంతో వారు వైఎస్ పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. రాష్ట్ర విభజన వల్ల కాంగ్రెస్ ఎక్కువగా నష్టపోయిందని చెబుతూ ఉంటార కానీ జగన్ సొంత పార్టీ పెట్టుకోవడం వల్లనే ఎక్కువగా నష్టపోయిందని.. ఆ పార్టీ ఓటు బ్యాంక్ అంతా వైసీపీకి వెళ్లిందని రాజకీయ నిపుణులు చెబుతారు. వైఎస్ఆర్ పై అభిమానంతో ఆయన కుమారుడికి అండగా ఉన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ ఓటర్లు వెనక్కి వచ్చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అదే సమయంలో వైఎస్ కమార్తె కూడా కాంగ్రెస్ వైపే ఉన్నారని ప్రజల్లోకి సందేశం పంపాలని కాంగ్రెస్ అగ్రనేతలు భావిస్తున్నారు. అందుకే ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అంగీకరించినట్లుగా తెలుస్తోంది. వైసీపీ నేతలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల ఓ ప్రెస్ మీట్ లో షర్మిల వైసీపీని పిల్ల కాలువతో పోల్చారు. ఆ పార్టీ నేతలు ఎప్పటికైనా సముద్రం లాంటి కాంగ్రెస్ లో కలవాల్సిందేనన్నారు. వైసీపీ భవిష్యత్ పై నమ్మకం లేని వారిని కాంగ్రెస్ లో చేర్చుకుని పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో షర్మిల ఉన్నట్లుగా తెలుస్తోంది.

## ఇది నిజమైతే.. తిరుమలకు గేమ్ ఛేంజర్ అవుతుంది..!

మొదటి పేజి తరువాయి



ఇక ఇప్పుడు టీటీడీ చైర్మన్‌గా పూసపాటి అశోక్ గజపతి రాజును చంద్రబాబు పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది నిజమైతే, ఇది తిరుమలకు గేమ్ ఛేంజర్ అవుతుంది. అశోక్ సూటిగా, చాలా ఆధ్యాత్మిక వ్యక్తి. అంతేకాకుండా ఆయన అవినీతి రహితుడు, వివాద రహితుడు కూడా.అలాగే, అతను సాధారణ జీవితాన్ని గడుపుతున్న వ్యక్తి , అధికారం , సిఫార్సులచే ప్రభావితం చేయబడడు. అశోక్ గజపతి రాజు సింహాచలం ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తగా, ఉత్తరాంధ్రలోని అనేక దేవాలయాలకు ధర్మకర్తగా కూడా ఉన్నారు.2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత, అప్పటి జగన్ ప్రభుత్వం అశోక్‌ను ఆలయ బోర్డుల నుండి తొలగించి ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించింది. అశోక్ తన హక్కుల కోసం కోర్టులో పోరాడవలసి వచ్చింది. కాబట్టి, ఈ చర్య సరైన రాజకీయ కథనాన్ని కూడా సెట్ చేస్తుంది. అశోక్ గజపతి రాజు కూడా అనేక ప్రజా ప్రయోజనాల కోసం 1000 ఎకరాలను విరాళంగా ఇచ్చారు. కాబట్టి ఆయనను టీటీడీ చైర్మన్‌గా నియమిస్తే భక్తుల్లో విశ్వాసం పెరుగుతుంది.

## స్కిల్ సెన్సస్ -డోర్-టు-డోర్ సర్వే

అమరావతి :: ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక స్థాయిలో ముందడుగు నడిపించే ప్రతిష్టాత్మకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు..భారతదేశంలోనే తొలిసారిగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్-సెన్సస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాయుడు చేసిన మొదటి ఐదు సంకేతాలలో ఇది ఒకటి. ఇదిలా ఉండగా, జనాభా గణన మాదిరిగానే స్కిల్ సెన్సస్‌ను చేపట్టేందుకు ప్రభుత్వం ఇంటింటికీ తిరిగి పర్యటనలు నిర్వహించాలని యోచిస్తోంది. ఈ సందర్శనల సమయంలో, అధికారులు కుటుంబ సభ్యులు, వారి నైపుణ్యాలు, విద్యార్హతలు , ప్రస్తుత ఉద్యోగ స్థితిని జాబితా చేస్తారు. వారు నిరుద్యోగులైతే, వారి నైపుణ్యాలకు సరిపోయే అవకాశాలను కనుగొనడంలో ప్రభుత్వం వారికి సహాయం చేస్తుంది. వారు ఉద్యోగంలో ఉండి తక్కువ జీతం పొందుతున్నట్లయితే, వారి నైపుణ్యం సెట్‌లకు సరిపోయే మెరుగైన-చెల్లింపు ఉద్యోగాలను కనుగొనడంలో ప్రభుత్వం వారికి సహాయం చేస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు పంచాయతీల సిబ్బందితో సర్వే నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక యాప్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారు. నివేదికల ప్రకారం రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది నిరుద్యోగ యువత ఉన్నారు. వారి వివరాలను సేకరించిన తర్వాత, ఈ వ్యక్తులు లేదా వారి కుటుంబాలు భవిష్యత్ సూచన కోసం ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందుకోవచ్చు. ప్రజల నైపుణ్యాలను అంచనా వేసేందుకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం

యోచిస్తోంది.డోర్ టు డోర్ సర్వే పూర్తయిన తర్వాత,కంపెనీల అవసరాలు,వాటి ఉద్యోగ అవసరాలను ప్రభుత్వం గుర్తిస్తుంది. వారు కంపెనీల అవసరాలు, నిరుద్యోగ యువత నైపుణ్యాల మధ్య అంతరాన్ని పరిష్కరిస్తారు,ఈ అంతరాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తారు. ప్రస్తుతం ప్రభుత్వం సమాచార సేకరణపై దృష్టి సారించింది.డేటా సేకరిస్తే వివిధ రంగాల్లో అవసరమైన శిక్షణపై స్పష్టత వస్తుంది. నైపుణ్య శిక్షణ కోసం సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (ఎస్ఎస్‌సి) సహాయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎస్ఎస్‌సిలు ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ, అగ్రికల్చర్, బ్యూటీ అండ్ వెల్నెస్, ఫుడ్, ఫర్నీచర్ , పవర్ వంటి వివిధ రంగాలలో శిక్షణా సౌకర్యాలను కలిగి ఉన్నాయి.స్కిల్ సెన్సస్‌ని ఇంటింటికీ తిరిగి సర్వే పూర్తి చేయడానికి మూడు నెలల సమయం పడుతుందని అంచనా. సర్వే అనంతరం సర్వే నివేదికల ఆధారంగా ప్రణాళిక రూపొందించనున్నారు. సిలబస్‌లో అవసరమైన మార్పులు చేయడంతో పాటు కళాశాల స్థాయిలో విద్యార్థులకు కొన్ని నైపుణ్యాలను అందించాలని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

## ఫలితాలు ప్రధానికి నైతిక ఓటమే

మొదటి పేజి తరువాయి

17వ లోక్‌సభలోనూ డెప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు కేటాయించలేదు" అని అన్నారు.

అంతటి మెజారిటీ మోదీ సర్కార్‌కు రాలేదు

"రాజ్యాంగంపై ఎన్‌డీఏ దాడి అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే లోక్‌సభ తొలి సెషన్‌లోనే ఎమర్జెన్సీ అంశాన్ని మోదీ సర్కార్ పదేపదే ప్రస్తావించింది. పార్టీలకతీతంగా, పక్షపాతరహితంగా వ్యవహరించాల్సిన స్పీకర్ కూడా అదే బాటలో పయనిస్తూ 'ఎమర్జెన్సీ'పై తీర్మానం చదవడం దిగ్భ్రాంతికరం. నాటి ఎమర్జెన్సీకి కారణమైన ఇందిరాగాంధీని ఆనాడు ప్రజలు తిరస్కరించినా తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో ఆమెకు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. భారీ మెజారిటీతో గెలిపించారు. అంతటి మెజారిటీ మోదీ సర్కార్‌కు కూడా రాలేదు" అని సోనియా అన్నారు.

ఆ మూడు చట్టాల అమలు నిలిపేయాలి

"పార్లమెంట్‌లో దారుణమైన భద్రతావైఫల్యాన్ని ఎలుగెత్తిచాటినందుకు అక్రమంగా ఇరుసభల్లో 146 మంది విపక్ష సభ్యులను బహిష్కరించారు. వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే కీలకమైన మూడు నూతన నేర బిల్లులను ఎలాంటి చర్చ జరపకుండానే ఏకపక్షంగా చట్టాలుగా ఆమోదింపజేసుకున్నారు. బిల్లులను సంస్కరించాల్సిఉందని, చర్చ జరగాలని ఎందరో న్యాయకోవిదులు మొత్తుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే వీటిపై సమగ్ర చర్చ జరగాలి. అప్పటిదాకా ఈ నేర చట్టాల అమలును తాత్కాలికంగా నిలిపేయాలి" అని సోనియా అన్నారు.

నీట్ లీకేజీలపై ప్రధాని మాట్లాడరా?

"లక్షలాది మంది యువత భవిష్యత్తును ఛిద్రం చేస్తూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఉదంతం వెలుగుచూస్తే మోదీ మాట్లాడరా? పరీక్ష పే చర్చా అంటూ తరచూ విద్యార్థులతో మాట్లాడే మోదీ ఈసారి ఎందుకు అదే విద్యార్థులకు మరోసారి పేపర్ లీక్ కాబోదని భరోసా ఇవ్వలేకపోతున్నారు? దారుణ నిర్లక్ష్యానికి విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలి. ఎన్‌సీఈఆర్‌టీ, యూజీసీ, విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలు గత పదేళ్లలో ఎంతగా పడిపోయాయో ఇట్టే అర్థమవుతోంది" అని అన్నారు.

## రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

### అభివృద్ధి కోసం కేసీఆర్ అడిగినన్ని నిధులు ఇచ్చేవారని వ్యాఖ్య

### ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి

### ఇటీవలి వర్షానికి రోడ్లన్నీ గుంతలమయంగా మారాయన్న మాజీ మంత్రి

హైదరాబాద్: నియోజకవర్గాల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ అడిగినన్ని నిధులు ఇచ్చేవారని... రేవంత్ రెడ్డి కూడా కక్ష సాధింపు చర్యలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో ఆమె పర్యటించారు. రోడ్ల పరిస్థితిపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యేకు స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శివారు మున్సిపాలిటీలలో వెలుస్తున్న కొత్త కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధులను విడుదల చేయాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లన్నీ గుంతలమయంగా మారాయన్నారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులన్నింటికీ మరమ్మతులు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు.

## అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కూల్చేసేందుకు ఎలాన్ మస్క్‌కు కాంట్రాక్ట్

### 2030 కల్లా ఐఎస్ఎస్ జీవితకాలం ముగింపు

### ఐఎస్ఎస్‌ను కూల్చే కాంట్రాక్ట్ ను ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేఎక్స్‌కు అప్పగింత

### ఈ దిశగా వ్యోమనౌకను నిర్మించనున్న స్పేస్ఎక్స్

### వ్యోమనౌక సాయంతో ఐఎస్ఎస్‌ను కక్ష్య తగ్గించి సముద్రంలో కూల్చేందుకు ప్రణాళిక

ఢిల్లీ: సుదీర్ఘకాలం సేవలందించిన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) కాలపరిమితి మరో ఆరేళ్లల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఐఎస్ఎస్‌ను నియంత్రిత విధానంలో సముద్రంలో కూల్చేసే

కాంట్రాక్ట్ ను టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ దక్కించుకున్నారు. ఇందు కోసం మస్క్ సంస్థ స్పేస్ ఎక్స్ ఓ వ్యోమనౌకను నిర్మించనుంది. ఈ స్పేస్ క్రాఫ్ట్ ఐఎస్ఎస్ కక్ష్యను క్రమంగా తగ్గించి చివరకు సముద్రంలో కూలిపోయేలా చేస్తారు. ఈ కాంట్రాక్ట్ విలువ దాదాపు 843 డాలర్లని సమాచారం (రూ. 7 వేల కోట్లు). అంతరిక్షంలో మానవులు నివాసం ఉండి, పలు రకాల పరిశోధనలు చేసేందుకు వీలుగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా, ఐరోపా, జపాన్, కెనడా, రష్యా కలిసి దీన్ని నిర్మించాయి. అంతరిక్షంలో అతిపెద్ద మానవ నిర్మిత కట్టడంగా ఐఎస్-ఎస్ రికార్డు సాధించింది. విడతల వారీగా దీని నిర్మాణాన్ని పూర్తి చేశారు. 1998లో దీని తొలి దశ ప్రారంభమైంది. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో ఐఎస్ఎస్ పరిభ్రమిస్తోంది. సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఐఎస్ఎస్ జీవితకాలం ముగింపు దశకు చేరుకుంది. తరచూ ఐఎస్ఎస్ లో గ్యాస్ లీకులు, ఇతర సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో తొలగించేందుకు నాసా నిర్ణయించింది. ఐఎస్ఎస్‌కు సంబంధించి రష్యా నిర్వహణ కాంట్రాక్ట్ 2028లో ముగిసిపోనుండగా అమెరికా ఇతర దేశాలు మాత్రం 2030 వరకూ నిర్వహణను చేపడతాయి.

ఐఎస్ఎస్‌ను కూల్చేది ఇలా..

నాసా శాస్త్రవేత్తల అంచనా ప్రకారం, ఐఎస్ఎస్ కూల్చివేత మూడు దశల్లో జరగనుంది. తొలి దశలో ఐఎస్ఎస్‌లోని ఉష్ణోగ్రతను నియంత్రించే సౌర ఫలకాలు, రేడియేటర్లను వేరు చేస్తారు. రెండో దశలో అంతరిక్ష కేంద్రానికి వెన్నెముక లాంటి ట్రస్ నుంచి ఇతర భాగాలను విడదీస్తారు. మూడో దశలో ఐఎస్ఎస్ కక్ష్యను క్రమంగా కుదిస్తూ భూవాతావరణంలోకి అత్యధిక వేగంతో ప్రవేశించేలా చేస్తారు. ఈ క్రమంలో తీవ్రమైన ఉష్ణం జనించి ఐఎస్ఎస్‌లో పలు భాగాలు ఆకాశంలో మండిబూడిదైపోతాయి. మిగిలిన వాటిని మాత్రం పసిఫిక్ మహాసముద్రంలో కూలేలా వాటి గమనాన్ని నిర్దేశిస్తారు. గతంలో స్కైలాబ్, మిర్ అంతరిక్ష కేంద్రాల కూల్చివేత ఆధారంగా శాస్త్రవేత్తలు ఈ ప్రణాళికను రూపొందించారు. ఇప్పటికే అనేక ఉపగ్రహాలను పసిఫిక్ మహాసముద్రంలోనే జల సమాధి చేశారు. దీంతో, ఈ సంద్రానికి వ్యోమనౌకల శ్మశానంగా పేరు స్థిరపడింది.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మెన్ గా పాలమూరు ముద్దుబిడ్డ!!

### అభినందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/**జూన్ 30 (గౌతమ్ న్యూస్):** భారత బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నూతన చైర్మన్‌గా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం పెద్ద పోతులపాడు గ్రామానికి చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టి ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు, ప్రస్తుతం ఆయన ఎస్బీఐ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న చల్లా శ్రీనివాసులు శెట్టిని ఎస్బిఐ చైర్మన్ గా ఆర్థిక సేవల సంస్థ బ్యూరో సిఫారస్ చేయడం సంతోషకర పరిణామం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హర్షం ప్రకటించారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మానవపాడు మండలంలోని పెద్ద పోతులపాడుకు చెందిన ఆయన ఎస్ బీ ఐ చైర్మన్ గా ఎన్నిక కానుండడం తెలంగాణకు, ఉమ్మడి పాలమూరు జిల్లాకు గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు శెట్టికి వ్యక్తిగతం గా మాజీ మంత్రి అభినందనలు తెలపారు, చల్లా.శ్రీనివాసులు శెట్టి స్పందిస్తూ నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినట్లు అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయి శిఖరాలకు చేరుకోవడం ఈ పాలమూరు జిల్లా కే గాక తెలంగాణ రాష్ట్రానికి ఎంతో పేరు తీసుకురావడం గర్వకారమని నిరంజన్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ఈ జిల్లా ప్రజలకు ఎన్న లేని సేవలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ విషయాన్ని టిఆర్ఎస్ వనపర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మీడియాకు తెలిపారు,

## రాజ్యాంగ హక్కుల రక్షణకై పోరాడుదాం

### మన భాష సంస్కృతి రాజ్యాంగ హక్కుల రక్షణకై పోరాడుదాం

### ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్ )తెలంగాణ రాష్ట్ర నాయకు లు జీ. సక్రు

గార్ల **/జూన్ 30 (గౌతమ్ న్యూస్):** బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో జూన్ 30 అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని ఆదివాసులు తిరుగుబాటు చేసి వారి హక్కులకై పోరాడిన రోజు అని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు జీ .సక్రు జరిగిన సభలో ఆయనఅన్నారు. సంతాల్ ఆదివాసుల తిరుగుబాటును స్మరించుకుంటూ చిన్న కిష్టాపురం కాలనీలో పూణేం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సదస్సు సభ జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సక్రు ప్రసంగిస్తూ మన భూములు మన అడవులు సహజ వనరులు రక్షణ కొరకై ఐక్యం కావలసిన సమయం అసన్నమైందని సంతాల్ ఆదివాసుల చారిత్రాత్మక తిరుగుబాటును ఆ పోరాటంలో అమరులైన సిద్దు కాను లాంటి అనేకమంది ఆదివాసి అమరుల త్యాగాలను స్మరించుకొని మన సామాజిక ఆర్థిక పరిస్థితులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించవలసిన అవసరం ఉందని అందుకోసం ఆదివాసులు పోరాడవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి పాపయ సుశీల కళమ్మ రాధమ్మ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన హెల్త్ సూపర్వైజర్ వీసం శకుంతల

టేకులపల్లి **/జూన్ 30 (గౌతమ్ న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో హెల్త్ సూపర్వైజర్ గా పని చేస్తున్న వీసం శకుంతల ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ వేడుక సమావేశం ఏర్పాటు చేసి ఆమెకు ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేయాలంటే మహిళలు భయపడే రోజుల్లో అందునా గిరిజన కుటుంబం నుంచి వచ్చి 34 సంవత్సరాల కు పైగా వైద్య ఆరోగ్య శాఖలో అందునా కమ్యూనికేషన్స్ రహదారులు సరిగ్గా లేని సమయంలో మారుమూల ప్రాంతాలలో గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చేవైద్య సేవలు అంకితభావంతో ప్రజలకు అందించడంలో వీసం శకుంతల గారి కృషి మరిచి పోలేనివి అని దీనికి నిదర్శనం ఇప్పటికీ ప్రజలు ఆమెకి ఇస్తున్న గౌరవమే దీనికి నిదర్శనమని అందులో ఆమెకు ఉన్న ఓర్పు సహనం ఇతరులకు ఎంతో ఆదర్శమని ఈ సందర్భంగా వైద్యాధికారి ఆమె సేవలను కొనియాడారు.1990 మే లో వేలేరుపాడు కోయిదాలో ఏఎన్ఎం గా ఉద్యోగం పొంది సుధా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గంగారం సబ్ సెంటర్ లో మరియు రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా పనిచేసి హెల్త్ సూపర్వైజర్ గా పదోన్నతిపై సులా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తిరిగి వచ్చి ఇక్కడ సేవలందించడం జరిగింది ఈ సందర్భంగా వక్తలు ఆమెతో కలిసి పని చేసిన తమ అనుభవాలను ఆమె అందించిన విశేషమైన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు వజ్జా పార్వతి, సీతమ్మ భద్రమ్మ, సత్యవతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా,ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, పబ్లిక్ హెల్త్ నర్సులు చంద్రకళ, దయామణి, తెరోజా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జా విజయ, కృష్ణ కుమార్, వైద్య సిబ్బంది బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలకు తరలిన గంగపుత్రులు

మానుకోట జిల్లా **/జూన్ 30 (గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లాలో ప్రతి ఏటా వర్షాలు సకాలంలో కురవాలని చెరువులు కుంటలు నిండి పాడి పంటలు ఉండాలని కోరుతూ, తెలుగు నెలల ప్రకారం ఆరుద్ర కార్తె ప్రారంభం కాగానే గంగపుత్ర కులదేవమైన గంగమ్మ తల్లిని వేడుకుంటూ వన భోజనాలకు గంగపుత్రులు వెళ్తారు. ఈ సందర్భంగా గంగపుత్ర కుటుంబ పెద్దలు గంగమ్మ తల్లిని కొలిచి సారా, చీరలతో అమ్మవారిని పూజలు చేసి మొక్కులు మొక్కి చెల్లించారు. ఈ వనభోజనాలు కార్యక్రమంలో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, పట్టణ గంగపుత్ర సంఘ అధ్యక్షులు దేశబోయిన వెంకటస్వామి, కందరబోయిన ఉపేందర్, దేశ బోయిన అనిల్ కుమార్, చుక్కల నరేష్, దేశబోయిన రవి, గోపు చంద్రశేఖర్, పిల్లి రాధాకృష్ణ, చుక్కల కనకయ్య, డొలి కృష్ణ, బయ్యా విక్రమ్, చుక్కల పరమేశ్వర్, చుక్కల నాగయ్య, కాపరబోయిన మధు, తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమై వ్యక్తిత్వం భాస్కరాచారి

### ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

### పిఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ

మానుకోట జిల్లా **/జూన్ 30 (గౌతమ్ న్యూస్):** సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, మహబూబాబాద్ జిల్లా పిఆర్టీయూ టీఎస్ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల గుర్తురు పాఠశాలలో గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు దురుసోజు భాస్కరాచారి పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఆర్టీయూ ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఎంతో మంది బడుగు బలహీన వర్గాల బిడ్డల భవితకు బాటలు వేసిన మహోన్నతమై వ్యక్తిత్వం కలిగిన వారు భాస్కరాచారి అని అన్నారురు. విద్యతో పాటుగా విద్యార్థులను మహోన్నతంగా తీర్చిదిద్దారని, ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ అనేది సహజమని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన భాస్కరా చారి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్.ఈ.ఓ జి .రాము, ఎమ్.ఎన్.ఓ శ్రీ బుచ్చయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు,పి. వేణుమాధవ రెడ్డి, బి.వి.రావు, ఏ.విజయ్ కుమార్, ప్రభాకర్ ,జెల్ల లక్ష్మీ నారాయణ మరియు తొర్రూరు మండల పిఆర్టీయూ టీఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పిఆర్టియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో స్మశాన వాటికల దుస్థితి..

### స్మశాన వాటికల్లో రోడ్డు నీళ్లు, విద్యుత్ సౌకర్యాలు కరువు..

### ఊరికి దూరంగా ఉండటంతో వెళ్ళని ప్రజలు..

### లక్షల ప్రజాధనం నిరుపయోగం..

### వినియోగంలోకి తేవాలంటున్న ప్రజలు..

టేకులపల్లి **/జూన్ 30 (గౌతమ్ న్యూస్):** ఉన్నవాడైనా పేదవాడైనా చనిపోతే అంతిమ సంస్కారానికి కావలసింది ఆరడుగుల స్థలమే. కానీ పేదోళ్లకు ఆ స్థలం లేక వాగులు, వంకలు, చెరువుగట్లే దిక్కయ్యేవి. ఒక వ్యక్తి మరణిస్తే దహన సంస్కారాలు చేయడానికి చాలా ఇబ్బందులయ్యేవి. గత ప్రభుత్వం ఆ కష్టాలను తీర్చేందుకు ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించాలనే ఉద్దేశంతో 10 లక్షలతో ఆ తర్వాత మరింత నాణ్యత ప్రమాణాలతో పాటు నీరు

కరెంటు అవసరమైన వసతులు కల్పించాలన్న లక్ష్యంతో మరో రెండు 2.60 లక్షలు పెంచి మొత్తం 12.60 లక్షల రూపాయలతో ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించింది. టేకులపల్లి మండలంలో మొత్తం 36 గ్రామపంచాయతీలు ఉన్నాయి. దాదాపు అన్ని గ్రామాలలో వైకుంఠధామాలను నిర్మించారు. వైకుంఠధామాలో రెండు దహన వాటికలు రెండు స్నానపు గదులు రెండు మరుగుదొడ్లు చిత్తా బస్మాలు అంత్యక్రియలకు అవసరమయ్యే తదితర సామాగ్రి ఉంచుకునేందుకు ఒక గది ఒక విశ్రాంతి గది తో పాటు తాగునీరు విద్యుత్తు ఏర్పాటు చేయాల్సి ఉంది. నిర్మాణాలు కట్టి వదిలేశారు తప్ప అందుకు అవసరమైన కరెంటు నీరు వెళ్ళడానికి దారి ఏర్పాటు చేయలేదు. ఊరికి దగ్గర ఉంటేనే మిషన్ భగీరథ కనెక్షన్ ఇస్తున్నారు. దూరం ఉన్నచోట బోరు వెయ్యాల్సి ఉన్నది కానీ గ్రామపంచాయతీ నిధుల లేమితో బోరు వేసేందుకు సర్పంచులు ముందుకు రాలేదు. కొన్ని బోర్లు వేసిన విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో వృధాగానే పడ్డాయి. కొన్నిచోట్ల ఊరికి దూరంగా గుట్టల్లో పొలాల్లో వైకుంఠధామాలు నిర్మించారు. కొన్ని వైకుంఠధామాలకు రోడ్డు కూడా లేవు. అక్కడిదాకా కరెంటు కనెక్షన్ ఇవ్వాలంటే అధిక ఖర్చుతో కూడుకున్న పని ఇందుకు కూడా గ్రామపంచాయతీల నుంచి అడుగు ముందుకు పడటం లేదు. వైకుంఠ దామాలు ప్రతి పంచాయతీలో వినియోగంలోకి రాకుండా అలంకారప్రాయంగా దర్శనామిస్తున్నాయి. వీటిని ప్రజలు వాడటం లేదు. ప్రజలు ఆచారాల ప్రకారం తమ వ్యవసాయ భూముల్లో మృతదేహాలను పూడ్చుతున్నారు. దహనం చేసేవారు కూడా వైకుంఠధామాలను వినియోగించకుండా పొలాల వద్దనే పూర్తి చేస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో అన్ని అంగులతో నిర్మించిన వైకుంఠధామాలు వృధాగా మారుతున్నాయి.. ఇందుకు

కారణం వీటి ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించకపోవడం వలననే ఇలా జరుగుతుందని పలు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. స్మశాన వాటికల నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించింది. కానీ నిధులు లేకపోవడంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి స్మశాన వాటికల్లో కనీస వసతులు కల్పించి స్మశాన వాటిక లను వినియోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జులై 3న చలో కలెక్టరేట్ ప్రోగ్రాంను జయప్రదం చేయండీ

టేకులపల్లి **/జూన్ 30 (గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలంలోని కే జీ బీ వీ హాస్టల్లో జనరల్ బాడి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రగతిశీల కే జీ బీ వీ నాన్ టీచింగ్ – వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 470 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో సుమారుగా 5000 మంది నాన్ టీచింగ్ వర్కర్స్ విద్యార్థినుల నాణ్యమైన విద్య కోసం 12 గంటలు శ్రమదోపిడి గురవుతూ అహర్నిశలు కష్టం చేస్తున్నా , వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత హామీలను అమలు చేయకుండా బుట్ట దాఖలు చేస్తున్నాయి అనిఅన్నారు. కే జీ బీ వీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కి బేసిక్ పేని నిర్ణయించి జీతాలు చెల్లించాలని అన్నారు.ఎన్నో ఏళ్ళుగా పోరాడి సాధించుకున్నచట్టాలను, కార్మికుల హక్కులకు రక్షణగా నిలిచినటువంటి 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజించి ఆదాని ,అంబాని లాంటి బడా కార్పోరేట్ కంపెనీలకు కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి ఈ ప్రభుత్వాలు చట్ట సవరణలు తీసుకొచ్చాయి అన్నారు. కే జీ బీ వీ లలో రిటైర్మెంట్ అవుతున్న మహిళా కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 10 లక్షల రూపాయలు అందించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా ఈ ప్రభుత్వాలు అడ్డుపడుతున్నాయన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల

రూపాయలను ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నాయన్నారు. కే జీ బీ వీ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలన్నారు,కే జి బి విల లో ఖాళీగా అన్న క్రింది స్థాయి పోస్టులను నింపి వర్కర్లపై పనిభారాన్ని తగ్గించాలన్నారు.,అలాగే ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించి, సెకండ్ ఏఎన్ఎం పోస్టులను ఇవ్వాలన్నారు. ఈ ప్రభుత్వాలు ఇచ్చిన హామీప్రకారం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు, ఈ సమస్యల పరిష్కారం కొరకు జులై 3 న జరిగే కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే ధర్నాకు కే జి బీ వీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టీ యూ టేకులపల్లి ఏరియా కమిటీ అధ్యక్షుడు మదార్ , నాన్ టీచింగ్ వర్కర్స్ సునీత,విజయ, సాలమ్మ,బి . సునీత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఉరికొయ్యలు-చెరసాలను అవహేళన చేస్తూన ఊరుకున్నం

### ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చినా 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటలను తీవ్రతరం చేద్దాం అశోక్ గాయల్ ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి

మానుకోట జిల్లా/**జూన్ 30 (గౌతమ్ న్యూస్):** ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని అమరుడు దేశెట్టి రామచంద్రయ్య ప్రాంగణం (వర్తక భవనం)లో నిర్వహించుకోవడం జరిగింది. కౌన్సిల్ కు ముందుగా పట్టణంలోని ముత్యాలమ్మ గుడి, అంబేద్కర్ సెంటర్ నుండి సభా ప్రాంగణం వరకు ప్రతినిధులతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కౌన్సిల్ ప్రారంభంలో అమరవీరులకు సంతాపంగా ఏఐకేఎంఎస్ అరుణ పతాకాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి ఎగురవేశారు. అనంతరం జరిగిన కౌన్సిల్ లో ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గాయల్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రలో నేడు ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని అనేక సంవత్సరాలుగా అఖిలభారత కిసాన్ మజ్దూర్ సభ (ఏఐకేఎంఎస్) భూమి, భుక్తి, విముక్తి పోరాటలను నిర్వహిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో వేలాది, వందలాది, ఎకరాల పోడు భూములను కొట్టించి ఆదివాసీలకు, గిరిజనులకు పంచిపెట్టిందని దొరతనానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని ఫారెస్టు అధికారుల ఆగడాలపై ఉద్యమించిందని నిత్య నిర్బందాలను, చిత్రహింసలను, అక్రమ కేసులను ఎదిరించి నిలిచి వందలాదిమంది ఎన్–కౌంటర్లలో తమ అమూల్యమైన ప్రాణాలను రాజ్యం బలి తీసుకున్నది, ఉరికొయ్యలు– చెరసాలను అవహేళన చేస్తూ దున్నే వాడికే భూమి నినాదాన్ని ముందుకు తీసుకుపోయింది. గత బీజేపీ ప్రభుత్వ హయాంలో రైతులకు వ్యతిరేకంగా 3 నల్ల చట్టాలను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం నేడు ఎన్.డి.ఏ కూటమి పేరుతో మరల అధికారంలోకి వచ్చి కేంద్రంలో ఫాసిస్ట్ పాలనను కొనసాగిస్తున్నాస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తూ, మేధావులపై, ఉద్యమకారులపై, మహిళలపై, విద్యార్థులపై, ఆదివాసీలపై కుట్ర కేసులు మోపుతున్నది ప్రశ్నించే గొంతుకులను నలిపి వేస్తున్నది. ఆరు నల్ల చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేసిన వాటి రద్దుకై పోరాటాలను తీవ్రతరం చేస్తూ ఈ ఫాసిస్ట్ మోడీ పాలనను తుదా ముట్టించాలంటే రైతులు, కూలీలు సంఘటితంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరెళ్ళి క్రిష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బి భాస్కర్, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విశ్వనాథ్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం సరళ, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పోమయ్య ప్రసంగించారు. ఈ సదస్సులో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బాడోత్ ఊక్లా, గంగిరెడ్డి, నాయకులు దొంతోజు ఉపెందర్, జిట్టబోయిన రామచంద్రు, కోటక్క, షర్ఫుదీన్, సూరబాక రాంబాబు, సట్ల యాకయ్య, కేస లింగయ్య, కొలిపాక ఐలయ్య, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జూన్ 30 (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాదం మరియు ఏఆర్ఎస్సై అబ్బయ్య ను ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాదం మరియు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్య ఈ రోజు తో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు.అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఎస్బి ఎస్సై శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ కి బలరాముడే దిక్కు

## బోలా శంకరుడైన బలరామునికే కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని రేవంత్ క్రియేటివ్ కాన్సెప్ట్ ఫౌండర్ రేవంత్ రాథోడ్

మానుకోట జిల్లా/వరంగల్/జూన్ 30 (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి లంబాడి సామాజిక వర్గానికి చెందిన పోరిక బలరాం నాయక్ కే కేటాయించాలని ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్.సి.సి కాన్సెప్ట్ టీం గౌతమ్ న్యూస్ రిపోర్టర్ తో రేవంత్ రాథోడ్ ఫోన్ ఇన్ ద్వారా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీలు కీలక పాత్ర పోషించిన విషయం యావత్ రాష్ట్ర ప్రజలకి తెలిసిన విషయమే. కేవలం లంబాడీల ఓట్ల ద్వారానే ఓడిపోయామని సాక్షాత్తు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము నిర్వహించుకున్న సమీక్ష సమావేశంలో మీడియా ముందు మాట్లాడారు. కానీ నేటి వరకు కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు మొదటి మంత్రి వర్గం సమావేశంలో మంత్రి పదవి ఇవ్వడంలో కొంత మేరకు విఫలం అయింది. ప్రస్తుతం జరుగుతున్న మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదవితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీకి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలని రేవంత్ రాథోడ్ డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి అనుభవం కలిగి, కల్మషం లేని వ్యక్తి, పార్టీని నడపగలిగే సత్తా రాష్ట్రంలో కేవలం పొరిక బలరాం నాయక్ కే వుందని, రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలిచిన నాయకుడు, కావున లంబాడి సామాజిక వర్గం నుండి ఎంపీ గా ఎదిగిన బలరాం నాయక్ కి తప్పకుండా పిసిసి అధ్యక్ష పదవి కేటాయించాలని రేవంత్ రాథోడ్ అన్నారు.

# గిరిజనుల హక్కుల సాధనకై ఛలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయండి

## బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు

మానుకోట జిల్లా /జూన్ 30 (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలో ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యాలయం నందు పోస్టర్ ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్. జూలై 1 న హైదరాబాద్ గిరిజన సంక్షేమ భవన్ మాసబ్ ట్యాంక్ నందు ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్, తండాలు, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లా కేంద్రంలో మైదాన ప్రాంతాలలో ఐటీడీఏ ఏర్పాటు చేయడం, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఎస్టి సబ్ ప్లాన్ నిధులను కేవలం గిరిజన అభివృద్ధి కొరకు మాత్రమే వినియోగించాలని ఉద్దేశంతో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గిరిజన ఐక్య సంఘాల తోటి గిరిజనుల హక్కుల సాధనకై చేపట్టే ధర్నా కార్యక్రమానికి వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, టౌన్ కార్యదర్శి దేవేందర్ నాయక్, యువజన జిల్లా అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ (చంద్రన్న) పార్టీకి రాజీనామా చేసిన జిల్లా కార్యదర్శి ఎస్. పుల్లన్న

బయ్యారం /జూన్ 30 (గౌతమ్ న్యూస్): సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న పార్టీలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చూస్తున్న కామ్రేడ్ ఎస్.పుల్లన్న ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాధ్యతలతో పాటు ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ అశోక్ పార్టీని నడుపుతున్న తీరును గమనించి తను ఎంతమాత్రం పార్టీని, ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లలేరని నిర్ధారణకు వచ్చి ఆ పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నానని. చంద్రన్న,అశోక్ లు అనుసరిస్తున్న పద్ధతి విప్లవోద్యమానికి నష్టం వాటిల్లేలా ఉందని గ్రహించి కామ్రేడ్ చంద్రన్న,అశోక్ లు విప్లవ ప్లయోజనాలను గుర్తించకుండా వ్యక్తిగత అజెండాతో ఉన్నారని, ఈ దోరణి విప్లవోద్యమానికి నష్టం చేకూర్చుతుందని భావిస్తున్నానని ఫలితంగా తను యధావిధిగా కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని న్యూడెమోక్రసీ నిర్మాణంలో ఉండి పనిచేయాలని నిర్ణయించుకున్నానని విప్లవ శ్రేణులు ప్రజలు ఈ విషయాలను అర్థం చేసుకోవాలని కోరారు.

# నేడు జరిగే ప్రజావాణిలో జిల్లా ఉన్నత అధికారులు సకాలంలో హాజరవ్వండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /జూన్ 30 (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : నేడు జులై 1న సోమవారం నాడు జరిగే కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పదవి విరమణ ఆత్మీయ సభ లో పాల్గొన్న

## ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్

దంతాలపల్లి /జూన్ 30 (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో %జనూ%గా పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న ఆత్మీయ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ .ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజల కోసం పని చేసే వ్యక్తి అని కొనియాడారు.గత 33 సంవత్సరాలుగా చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.రిటైర్మెంట్ తరువాత ప్రశాంతమైన జీవితం కొనసాగించాలి అని,పూర్తి ఆరోగ్యం తో జీవించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ కు "త్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ" అవార్డు

## అవార్డు ప్రధానం చేసిన గ్రీన్ మ్యాప్ ఫుల్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అశుతోష్ వర్మ.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జూన్ 30 (గౌతమ్ న్యూస్): సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కు ప్రియమైన తెలంగాణ అవార్డును గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రదానం చేసిన ప్రముఖ గ్రీన్ మ్యాపుల్ సంస్థ స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి.. 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను సృష్టించినందుకు గుర్తింపు సింగరేణి భవన్, జూన్ 30, 2024 సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను(మినీ ఫారెస్ట్) సృష్టించినందుకు గుర్తింపుగా సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు "త్రీ మాన్ ఆఫ్ తెలంగాణ "అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ -2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్.బలరామ్ కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి ఏడాది ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్.బలరామ్ ఇప్పటికే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారని, సింగరేణి సంస్థ కూడా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేస్తున్న సంస్థల్లో అగ్రగామి గా నిలిచిందని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారిగా ఉన్నత స్థాయిలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ పర్యావరణ పరిరక్షణ కోసం ఒక్కడే 18 వేల మొక్కలు నాటి 6 జిల్లాల్లో 35 చిన్న అడవులుగా( మినీ ఫారెస్ట్ ) సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు. ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడంతో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021-22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎం పి డి ఐ గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతీ అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వన మహోత్సవంలో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. అలాగే పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు వీలుగా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్సు బోధిస్తున్నామని.. ప్రతీ క్లాస్ లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు చెప్పారు. తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఈ అవార్డు సింగరేణిలోని పర్యావరణహితులందరికీ చెందుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పట్టించుకోని అధికారులు. హరిగోస పడుతున్న రైతులు.

# బయ్యారంలో లేని బందెలదొడ్డి

బయ్యారం /జూన్ 30 (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ లో ఉన్న బందెల దొడ్డిని తొలగించి బాలికల హై స్కూల్ కు ఆ స్థలం కేటాయించి బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు, అంత వరకు బాగానే ఉన్నా అధికారులు బందెల దొడ్డి నీ విస్మరించారు, రైతులు జూన్ మాసం నుండి ఖరీఫ్ సీజన్ లో వరి, మొక్క జొన్న, విత్తనాలు విత్తుకున్నారు, పశు పోషణ దారులకు చెందిన పశువులు తమ పశువులను మేతకు విడిచి ఇంటి వద్దే ఉండడం తో పశువులు రైతుల పంటచేనును ధ్వంసం చేస్తుండడంతో రైతులు పంట చేనును కాపాడుకునెందుకు నానా ఇబ్బందులుకు గురి అవుతున్నారు, బయ్యారం,జగ్గుతండా జీపి లో బందెల దొడ్డి లు లేకపోవడం తో పశువుల పెంపకం దారులు విచ్చలి విడిగా పశు వులను బయట కు వదులుతున్నారు.పశువుల తో పంట పొలాలకు నష్టం వాటిల్లుతుంది, అలా రైతుల పంట నాశనం చేసే పశువులను బందెల దొడ్డి లో పెడితే గ్రామ పంచాయతీ లకు ఆదాయం సమాకూరుతుంది,అట్టి పశువుల యజమానులు గ్రామ పంచాయతి కి నిర్ణీత రుసుము చెల్లించి తమ పశువులను విడిపించికెళ్తారు.ఇప్పటికి కూడా చాలా గ్రామాల్లో ఒక వేళ పశువులు తప్పిపోయి వచ్చినా, ఒకరి పశువులు మరొకరి పంటను పొరపాటున మేసినా బందెల దొడ్డి లోకి తోలేస్తారు. వాటి యజమానులు వచ్చి నష్టపడిన సొమ్మును చెల్లించి వారి పశువులను తీసుకెళ్తారు. గ్రామానికి ఆదాయం వచ్చే మార్గం ఉంటుంది, రైతులకు పంటకు నష్టం జరగకుండా ఉంటుంది, బయ్యారం,జగ్గుతండా గ్రామం లో వేంటనే బందెల దొడ్డి ఏర్పాటు చెయ్యాలని స్థానిక రైతులు కోరుకుంటున్నారు.

నామ బాబురావు (రైతు )

బయ్యారం గ్రామపంచాయతీ పరిధి లో బందెల దొడ్డి తొలగించి పది సంవత్సరాల అయింది.ప్రతి ఖరీఫ్ ,రబీ పంటకాలంలో పశు వులు పంట పొలలో పంట నష్టం చేస్థున్నాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు పంట పొలాలను కాపాడు కోవాల్సిన దుస్థితి . అధికారులు నిర్మాణం చేయడం లేదు.రైతు రాజ్యం అంటారు..రైతుల గురించి పట్టించుకునే నాధుడు లేడు.

# మానుకోటలో మాల జర్నలిస్ట్ ల మొదటి వార్షికోత్సవం

మానుకోట జిల్లా /జూన్ 30 (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ డీ.ఈ విద్యుత్ శాఖ మహబూబాబాద్, ఎన్.వెంకట్ ప్రముఖ ఇండస్ట్రియాలిస్ట్ హైదరాబాద్, అసోద భాస్కర్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు తెలంగాణ మాల మహానాడు, సూర్ణపు సోమయ్య 29 వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబాబాద్, బెజ్జం ప్రేమ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ మాల మహానాడు, నీరుడు సామెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబెడ్కర్ యువజన సంఘం మహబూబాబాద్, జంగం రవి కుమార్ ఇండియన్ మెడికల్ కెమిస్ట్రీ

అండ్ డ్రగిస్ట్ పట్టణ కన్వీనర్ మహబూబాబాద్, చిత్తనూరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) మహబూబాబాద్, మద్దినేని గుట్టయ్య టి.యు.డబ్ల్యూ.జే (143) జిల్లా కార్యదర్శి మహబూబాబాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ మానుకోట జిల్లాలో మాల జర్నలిస్టులు యూనియన్ ఏర్పడి మొదటి సంవత్సరం అయినందున పండగలాగా చేసుకోవడం, ఈ మాల జర్నలిస్టు అసోసియేషన్ మొదటి వార్షికోత్సవానికి రావడం ఆనందంగా ఉంది. జర్నలిస్టు అంటేనే వెతికి, వెలికి తీసే కలం అని అర్థం. ఇలాంటి కలానికి పదును ఎక్కువగా ఉండాలి. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఈ రంగం వారికి ఆ విధంగా అన్ని సౌకర్యాలు ఉండాలని, సమానంగా రాశారు. అంబేద్కర్ లేకపోతే నువ్వు నేను అనే భేదం లేకుండా, ఈ సమాజంలో మనకు గుర్తింపు ఉండేది కాదు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఫలం ప్రభుత్వం ద్వారా అందుకుంటున్నాం. జర్నలిస్టులు వెనుకకు తిరిగి చూడకుండా మీ భవిష్యత్తు కార్యాచరణ ముందు ఉండే విధంగా, వెనుతెరిగి చూడకుండా, ప్రతి అక్షరానికి విలువ వచ్చే విధంగా, గొప్పగా జీవించాలి. తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు కలుగుర నాగరాజు అంబేద్కర్ జిల్లా నాయకులు, తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్, తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్, తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి బండ రాజ్ కుమార్, ప్రముఖ జర్నలిస్టులు, జిల్లా యూనియన్ జర్నలిస్టులు ఉన్నారు.

# ప్రపంచ పర్యావరణ సంస్థకు ఉత్తమ జాతీయ పర్యావరణ సంస్థ అవార్డు ను అందజేసిన

## ఎన్టీఆర్ సినిమా అవార్డుల మహోత్సవ వేడుకల నిర్వాహకులు.

భద్రాచలం కొత్తగూడెం ఆర్ సి /జూన్ 30 (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ దాస్పల్ల హోటల్లో జరిగిన ఎన్టీఆర్ సినిమా అవార్డుల ప్రధాన మహోత్సవంలో ప్రపంచ పర్యావరణ సంస్థ కు ఉత్తమ జాతీయ పర్యావరణ సంస్థ అవార్డును బహుకరిస్తున్న ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు సినీ రంగ ప్రముఖులు మీ అందరి ప్రేమ ఆశీస్సులతోటి పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం ముఖ్యంగా మన జేబీఎస్ క్లాస్మేట్స్ అందరూ కూడా ఈ వర్షాకాలంలో ఒక్కొక్కరు ఐదు మొక్కలు నాటండి నాకు మీరు బహుమతిగా అందించండి భవిష్యత్తు తరాలకు మంచి గాలి మంచినీరు మంచి భూమి మంచి ఆహారాన్ని అందిద్దాం. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ మహా యజ్ఞంలో మీరు మాతో కలిసి రండి మీరు నేను మనందరం కలిసి ప్రకృతి కోసం జీవిద్దాం ప్రకృతిలో జీవిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, సినీ యాక్టర్ లు మాదాల రవి, రచ్చ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగుల వెంకటేష్ బర్త్డే వేడుకలు నిర్వహించారు

మరిపెడ /జూన్ 30 (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల మున్సిపాలిటీ కేంద్రంనికి చెందినగా గంగుల శ్రీహరి(పాపులాల్ హాస్పిటల్) శ్రీహరి పెద్ద కుమారుడు గంగుల వెంకటేష్ బర్త్డే వేడుకలు మరిపెడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సరిత అనంతగిరి సంధ్య. నీరుడు మౌనిక.అనంతగిరి శ్రావణ్ నీరుడుమనోజ్.గంగుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# గోదాట్లో ముంచేసి 'తెల్ల' మొహం!

అమరావతి: పోలవరం పనులను ఈనెల 17న క్షేత్రస్థాయిలో పరిశీలించిన సమయంలో వ్యవహరించిన రీతిలోనే శ్వేతపత్రం పేరుతో శుక్రవారం సీఎం చంద్రబాబు మరోసారి పచ్చి అబద్ధాలను కళ్లార్పకుండా చెప్పేశారు! నిజాలను నిస్సిగ్గుగా గోదాట్లో కలిపేశారు! 2014 జూన్ 8 నుంచి 2019 మే 29 మధ్య గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు కమీషన్ల దాహంతో చేసిన చారిత్రక తప్పిదాల వల్ల ప్రాజెక్టులో జరిగిన విధ్వంసం.. ఫలితంగా పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్‌పై నెడుతూ నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు వల్లించారు. వైఎస్ జగన్‌పై వ్యక్తిగత దూషణలకు దిగి తన ఉక్రోషాన్ని వెళ్లగక్కారు. ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది మాత్రం చెప్పలేకపోయారు. చంద్రబాబు సర్కార్ 2014-19 మధ్య చేసిన చారిత్రక తప్పిదాలను 2019 మే 30న సీఎంగా బాధ్యతలు చేపట్టగానే సరిదిద్దుతూ కరోనా లాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ రికార్డు సమయంలో స్పిల్‌వే, స్పిల్ ఛానల్, అప్రోచ్ ఛానల్, పైలట్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను వైఎస్ జగన్ పూర్తి చేశారు. 2021 జూన్ 11న గోదావరి వరద ప్రవాహాన్ని స్పిల్‌వే మీదుగా 6.1 కి.మీ. పొడవున మళ్లించారు. కుడి కాలువతోపాటు ఎడమ కాలువలో అత్యంత కీలకమైన వరాహ నదిపై అక్విడెక్టు లాంటి కీలక నిర్మాణాలతోపాటు కుడి, ఎడమ కాలువలను జలాశయంతో అనుసంధానం చేసే కనెక్టివిటీస్‌ను పూర్తి చేశారు. 960 మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం పనులను కొలిక్కితెచ్చారు. చంద్రబాబు సర్కార్ చారిత్రక తప్పిదాలకు పాల్పడకపోయి ఉంటే 2022 జూన్ నాటికే జగన్ పోలవరాన్ని పూర్తి చేసి ఉండేవారని సాగునీటిరంగ నిపుణులు తేల్చిచెబుతున్నారు. పోలవరం పనుల్లో జాప్యం వల్ల జరుగుతున్న నష్టానికి చంద్రబాబుదే పూర్తి బాధ్యతని స్పష్టం చేస్తున్నాయి. పోలవరాన్ని కమీషన్ల కోసం చంద్రబాబు ఏటీఎంగా మార్చుకున్నారని 2019లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలే నాడు టీడీపీ సర్కార్ అవినీతికి నిదర్శనమని గుర్తు చేస్తున్నారు.

### బాబు చేస్తే ఒప్పు.. జగన్ చేస్తే తప్పా?

పోలవరం హెడ్ వర్క్స్ పనుల నుంచి ప్రధాన కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్‌ని 2018లో తప్పించి రూ.2,917 కోట్ల విలువైన వాటిని నామినేషన్ పద్ధతిలో నవయుగకు నాడు చంద్రబాబు అప్పగించడాన్ని పీపీఏ తప్పుబట్టింది. దేశ చరిత్రలో నామినేషన్ పద్ధతిలో ఇంత పెద్ద ఎత్తున పనులు కట్టబెట్టిన దాఖలాలు ఎక్కడా లేవు. కాంట్రాక్టర్‌ను మార్చితే పనుల్లో ఏదైనా సమస్య తలెత్తితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ అప్పటి కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి అమర్జీత్‌సింగ్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక చంద్రబాబు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టిన పనులను 2019 ఆగస్టులో రద్దు చేసి, వాటికి జలవిద్యుత్కేంద్రం పనులను జత చేసి రివర్స్ టెండరింగ్ నిర్వహించారు. దీని ద్వారా ఖజానాకు రూ.784 కోట్లు ఆదా అయ్యాయి. రివర్స్ టెండరింగ్‌తో తన అక్రమాలు బయటపడటాన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు కాంట్రాక్టర్‌ను మార్చడం వల్లే పోలవరం పనుల్లో విధ్వంసం చోటుచేసుకుందని తాజాగా సూత్రీకరించడం గమనార్హం. రివర్స్ టెండరింగ్‌లో పనులు దక్కించుకున్న మేఘా సంస్థ గోదావరి వరద తగ్గాక 2019 నవంబర్‌లో పనులు ప్రారంభించింది. 2020 మార్చి నుంచి 2021 ఆఖరు వరకూ కరోనా విజృంభించినా పనులను కొనసాగించింది. చంద్రబాబు సర్కార్ పునాది స్థాయిలోనే వదిలేసిన స్పిల్‌వేను 48 గేట్లతో సహా రికార్డు సమయంలో పూర్తి చేసింది వైఎస్ జగన్ ప్రభుత్వమే. స్పిల్‌వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేసి 2021 జూన్ 11న గోదావరి వరద ప్రవాహాన్ని స్పిల్‌వే మీదుగా 6.1 కి.మీ. పొడవున మళ్లించారు. వాస్తవాలు ఇలా ఉండగా 2021 వరకూ కాంట్రాక్టర్ లేకపోవడం వల్ల పనులు ఆగిపోయినట్లు సీఎం చంద్రబాబు చెప్పడంపై అధికార వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

### పోలవరం వైఎస్సార్ స్వప్నం..

పోలవరం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 194.6 టీఎంసీలు కాగా కుడి, ఎడమ కాలువల కింద 7.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కృష్ణా, గోదావరి డెల్టాల్లో 23.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా 8 లక్షల ఎకరాలకు నీళ్లందించవచ్చు. విశాఖ తాగు, పారిశ్రామిక అవసరాలతోపాటు 28.5 లక్షల మంది దాహార్తిని తీర్చవచ్చు. 960 మెగావాట్ల జలవిద్యుత్ కూడా అందుబాటులోకి వస్తుంది. అందుకే పోలవరాన్ని ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా అభివర్ణిస్తారు. 1941లోనే ఈ ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించినా 2005 వరకూ ఏ ఒక్క సీఎం కూడా కన్నెత్తి చూడటానికి కూడా సాహసించలేకపోయారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ 2005లో పోలవరం పనులను ప్రారంభించారు. కుడి, ఎడమ కాలువలలో అధిక భాగం పనులు చేయించారు. జలాశయం పనులకు అవసరమైన భూమిలో అధిక భాగం సేకరించారు. జలాశయం పనులను కొలిక్కి తెచ్చే క్రమంలోనే మహానేత అమరుడయ్యారు. వైఎస్సార్‌కు ముందు 1995 నుంచి 2004 మధ్య ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్న చంద్రబాబు ఏ రోజూ పోలవరం పనులు చేపట్టాలని ఆలోచన చేసిన పాపాన పోలేదు. ఇప్పుడు పోలవరాన్ని తన కలగా చంద్రబాబు అభివర్ణించడం గమనార్హం.

### చారిత్రక తప్పిదం వల్లే విధ్వంసం

' విభజన నేపథ్యంలో 2014లో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం వంద శాతం వ్యయాన్ని తామే భరించి పూర్తి చేస్తామని విభజన చట్టంలో హామీ ఇచ్చింది. ఆ మేరకు పనులు చేపట్టేందుకు పీపీఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ)ని ఏర్పాటు చేసింది. 2014 జూన్ 8న సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు పీపీఏతో ఒప్పందం చేసుకోకుండా పోలవరం నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి అప్పగించాలని కేంద్రాన్ని కోరుతూ వచ్చారు. ఈ క్రమంలో ప్రత్యేక హోదాను కూడా తాకట్టు పెట్టేందుకు సిద్ధమవడంతో 2016 సెప్టెంబరు 7న అర్ధరాత్రి పోలవరం నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి కేంద్రం అప్పగించింది. నీటిపారుదల విభాగానికి అయ్యే వ్యయాన్ని మాత్రమే 2013-14 ధరల మేరకు ఇస్తామని కేంద్రం పెట్టిన మెలికకు చంద్రబాబు అంగీకరించారు. ఆ మరుసటి రోజే అంటే 2016 సెప్టెంబరు 8న హెడ్‌వర్క్స్ (జలాశయం) పనుల అంచనా వ్యయాన్ని రూ.1,481 కోట్లు పెంచేశారు. ' ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కిన చంద్రబాబు కమీషన్ల దాహంతో ప్రధాన కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్‌ని అడ్డుపెట్టుకుని పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించారు. గోదావరి వరదను మళ్లించేలా స్పిల్‌వే, స్పిల్ చానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల పనులను పూర్తి చేయకుండానే.. 2017 నవంబర్‌లో ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-2లో 1,396 మీటర్ల పొడవున పునాది డయాఫ్రమ్ వాల్ పనులు చేపట్టి 2018 జూన్ 11 నాటికి పూర్తి చేశారు. ' స్పిల్‌వే పునాది స్థాయిలో ఉండగానే.. 2018 నవంబర్‌లో 35 మీటర్ల కాంటూర్ పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామని పీపీఏ, సీడబ్ల్యూసీకి హామీ ఇచ్చి ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను చంద్రబాబు ప్రారంభించారు. వాటిని ప్రధాన ప్రాజెక్టుగా భ్రమింపజేసి 2019 ఎన్నికల్లో లబ్ధి పొందాలన్నది ఆయన ఎత్తుగడ. కానీ 2019 ఫిబ్రవరి నాటికి కూడా నిర్వాసితులకు పునరావాసం కల్పించలేదు. నిర్వాసితులకు పునరావాసం కల్పించలేక.. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాలను వదిలేసి చివరకు చేతులెత్తేశారు. ' 2019 మే 30న సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 2019 జూన్ రెండో వారంలోనే గోదావరికి వరద ప్రారంభమైంది. ఆ ఏడాది వచ్చిన భారీ వరద ప్రవాహం ఎగువ కాఫర్ డ్యామ్ ఖాళీ ప్రదేశాల గుండా అధిక ఉద్ధృతితో ప్రవహించడంతో ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో ఇసుక తిన్నెలు కోతకు గురై సగటున 26 నుంచి 36.5 మీటర్ల లోతుతో భారీ అగాధాలు ఏర్పడ్డాయి. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-2లో డయాఫ్రమ్‌వాల్ కోతకు గురై నాలుగు చోట్ల 485 మీటర్ల మేర దెబ్బతింది. ' ఎగువ కాఫర్ డ్యామ్ ఇరువైపులా ఖాళీ ప్రదేశాలను వదిలేయడం వల్లే గోదావరి వరద అధిక ఉద్ధృతితో ప్రవహించి ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతంలో కోతకు గురై విధ్వంసం చోటు చేసుకుందని, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని, ఇది పూర్తిగా మానవ తప్పిదం వల్లే జరిగిందని ఐఐటీ-హైదరాబాద్, ఎన్‌హెచ్‌పీసీ (నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్) నిపుణులు స్పష్టంగా తేల్చిచెప్పారు. తద్వారా చంద్రబాబు నిర్వాకాలను నిర్ధారించారు. 2019 మే 30న వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించగా అదే ఏడాది జూన్ రెండో వారంలో వరద ప్రారంభమైంది. అలాంటప్పుడు 12 రోజుల్లో కాఫర్ డ్యామ్‌ల ఖాళీలను పూర్తి చేసి, నిర్వాసితులకు పునరావాసం కల్పించడం అసాధ్యం. దీన్నిబట్టి నాడు చంద్రబాబు సర్కార్ తప్పిదం వల్లే ఈ విధ్వంసం చోటుచేసుకుందని ఐఐటీ-హైదరాబాద్, ఎన్‌హెచ్‌పీసీలు తేల్చిచెప్పినట్లు స్పష్టమవుతోంది. తాను చేసిన ఈ చారిత్రక తప్పిదాన్ని వైఎస్ జగన్‌పై నెట్టేందుకు చంద్రబాబు పదేపదే యత్నిస్తుండటాన్ని నిపుణులు తప్పుబడుతున్నారు.

### 14 ఏళ్లలో... 24.85% ఐదేళ్లలోనే... 24.94%

పోలవరం పనులను 2014-19 మధ్య తాను 72 శాతం చేస్తే.. 2019-24 మధ్య వైఎస్ జగన్ అరకొరగా చేశారంటూ సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ.. పోలవరం పనులు ఇప్పటికి పూర్తయింది 49.79 శాతమే. ఇందులో 2005 నుంచి 2019 మధ్య జరిగిన పనులు 24.85 శాతం కాగా మిగతా 24.94 శాతం పనులు 2019-24 మధ్య వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో పూర్తి కావడం గమనార్హం. 2005-14 మధ్య దివంగత వైఎస్సార్ హయాంలో రూ.4,730.71 కోట్ల విలువైన పనులు జరిగాయి. 2014-19 మధ్య చంద్రబాబు రూ.10,649.39 కోట్లు వ్యయం చేశారు. 2019-24 మధ్య వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రూ.8,629 కోట్లు వ్యయం చేశారు. వాస్తవం ఇలా ఉంటే.. 2014-19 మధ్య తాను రూ.11,762.47 కోట్లు వ్యయం చేశానని.. 2019-24 మధ్య కేవలం రూ.4,167 కోట్లను మాత్రమే జగన్ సర్కార్ ఖర్చు చేశారని చంద్రబాబు చెప్పడం విస్మయం కలిగిస్తోంది. ఇక పోలవరం పనులకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి వెచ్చించిన రూ.3,385.58 కోట్లను కేంద్రం రీయింబర్స్ చేసింది. అంటే.. ఆ డబ్బు రాష్ట్ర ఖజానాలోకి చేరింది. కానీ.. దాన్ని వైఎస్ జగన్ సర్కార్ దారి మళ్లించినట్లుగా చంద్రబాబు చిత్రీకరించడాన్ని ఆర్థిక నిపుణులు తప్పుబడుతున్నారు.

### కొసమెరుపుజి

'గోదావరి వరద ప్రవాహాన్ని మళ్లించేలా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను కట్టాలి. కట్టాక ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పునాది డయాఫ్రమ్ వాల్ వేయాలి' అని అన్యాపదేశంగా తాజాగా సీఎం చంద్రబాబు అంగీకరించడం కొసమెరుపు. కాఫర్ డ్యామ్‌ల జీవితకాలం మూడు నాలుగేళ్లకు మించి ఉండదని అధికారులకు చెబుతున్న సమయంలో అన్యాపదేశంగా తాను చేసిన చారిత్రక తప్పిదాన్ని అంగీకరించారు.

### 45.72 మీటర్లకు ఒక్క ఇంచ్ కూడా తగ్గదు

పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు తగ్గిస్తున్నారంటూ 2021 నుంచి పాడుతున్న పాటనే చంద్రబాబు తాజాగా మరోసారి పాడారు. అయితే ప్రాజెక్టు స్పిల్‌వేను ఇప్పటికే నిర్మించామని.. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పూర్తయ్యాక టేపు తీసుకుని వెళ్లి కొలుచుకోవాలని.. 45.72 మీటర్ల కంటే ఒక్క ఇంచ్ కూడా తగ్గదని 2021 నుంచి 2024 దాకా వైఎస్ జగన్ చెబుతూనే ఉన్నారు. అప్పటి కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కూడా ఇదే అంశాన్ని లోక్‌సభ, రాజ్యసభలో రాతపూర్వకంగా తేల్చి చెప్పారు. ఏదైనా ప్రాజెక్టు పూర్తయ్యాక డ్యామ్ భద్రత దృష్ట్యా ఒకేసారి గరిష్ట స్థాయిలో నీటిని నిల్వ చేయరు. సీడబ్ల్యూసీ మార్గదర్శకాల మేరకు ప్రాజెక్టు పూర్తయిన మొదటి ఏడాది నీటి నిల్వ సామర్థ్యంలో 1/3వ వంతు.. ఆ తర్వాత నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తూ 2/3వ వంతు.. డ్యామ్ భద్రతను పరిశీలిస్తూ, నిర్వాసితులకు పునరావాసం కల్పించి మూడో ఏడాది పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేస్తారు. ఈ మార్గదర్శకాల మేరకే పోలవరంలో తొలి ఏడాది 41.15 మీటర్ల ఎత్తులతో నీటిని నిల్వ చేస్తారు. దాన్నే ప్రాజెక్టు ఎత్తుగా చంద్రబాబు చిత్రీకరించటాన్ని అధికారవర్గాలే తప్పుబడుతున్నాయి. ' చంద్రబాబు చారిత్రక తప్పిదాల వల్ల పోలవరంలో చోటుచేసుకున్న విధ్వంసాన్ని చక్కదిద్దుతూ పనులను వైఎస్ జగన్ ప్రణాళికాబద్ధంగా పరుగులెత్తించారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల పనులను ప్రారంభించడానికి ముందు అంటే 2018 నవంబర్‌కు ముందు..

# వర్సిటీ వీసీలకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ అల్టిమేటం

**మంత్రి పీఏ నుంచి నేరుగా రిజిస్ట్రార్‌లకు ఫోన్ ద్వారా సమాచారం**

**జేఎన్‌టీయూ (ఏ), ఎస్కేయూ, ఏయూ, కృష్ణా, ద్రవిడ వర్సిటీల**

**ప్రజా వ్యతిరేక టీడీపీ మార్క్ పాలన ప్రారంభమైందని విద్యావేత్తల ఆవేదన**

అనంతపురం/విశాఖ సిటీ/గుడుపల్లె (చిత్తూరు జిల్లా)/కోనేరు సెంటర్ (మచిలీపట్నం) : అధికారంలోకి వచ్చిన క్షణం నుంచే కక్ష సాధింపు చర్యలకు తెగబడుతున్న టీడీపీ ప్రభుత్వం.. చివరకు సరస్వతీ నిలయాలైన విశ్వవిద్యాలయాలపైనా విరుచుకుపడుతోంది. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న వైస్ ఛాన్సలర్లు వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోవాలని అల్టిమేటం జారీచేసింది. ఈ మేరకు ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పీఏ నుంచి రిజిస్ట్రార్‌లకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయా పదవులకు వీసీలు, రిజిస్ట్రార్‌లు రాజీనామా చేసి వెళ్లిపోవాలని చెప్పారు.

### అధికారికం కాదులే అని ఆగినా..

లోకేశ్ పీఏ పేరుతో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా ప్రభుత్వం అలాంటి చర్యలు తీసుకోదని వీసీలు తొలుత భావించారు. అదే నిజమైతే అధికారికంగా ఉత్తర్వులు ఇస్తారు కదా అని అనుకున్నారు. ఎవరో ప్రాంక్ కాల్‌చేసి ఉండవచ్చని వీసీలు మిన్నకుండిపోయారు. దీంతో నేరుగా వైస్‌ఛాన్సలర్ల వాట్సాప్ గ్రూపులో అధికారికంగా మెసేజ్ పెట్టారు. తక్షణమే వీసీలు, రిజిస్ట్రార్‌లు తప్పుకోవాలని అందులో ఆదేశించారు. ఈ నేపథ్యంలో.. జేఎన్‌టీయూ (ఏ), ఎస్కేయూ వీసీలు, రిజిస్ట్రార్‌లు తమ పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో.. ' జేఎన్‌టీయూ (ఏ) వీసీ ప్రొఫెసర్ జీవీఆర్ శ్రీనివాసరావు గురువారం సాయంత్రమే తన పదవికి రాజీనామా చేశారు. రిజిస్ట్రార్ ప్రొ. సి.శశిధర్ సైతం రిలీవ్ అయ్యారు. దీంతో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణను నియమించిన వీసీ శ్రీనివాసరావు.. అనంతరం తన రాజీనామా పత్రాన్ని ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపారు. ' అలాగే, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. హుస్సేన్‌రెడ్డి కూడా శుక్రవారం సాయంత్రం తన పదవికి రాజీనామా చేశారు. ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య మాత్రం పదవిలో కొనసాగేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ' ద్రవిడ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి కూడా శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలు రాజీనామా చేస్తున్నారు కాబట్టి మీరు కూడా రాజీనామా చేయాలని శుక్రవారం ఉదయం ఎవరో ఫోన్ ద్వారా ఆమెను ఒత్తిడి చేశారని సమాచారం. రాజీనామా చేయకపోతే వచ్చే సోమవారం ద్రవిడ వర్సిటీలో ఆందోళన చేస్తామని వీసీని హెచ్చరించారని తెలిసింది. దీంతో ఆమె శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేసి, రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా గవర్నరుకు పంపించారు. సాయంత్రమే ద్రవిడ వర్సిటీ వదిలి వెళ్లిపోయారు. ' అలాగే, కృష్ణా యూనివర్సిటీ వీసీ జి. జ్ఞానమణి సైతం శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. పైనుంచి వచ్చిన ఒత్తిళ్లకు తలొగ్గి ఆయన తన పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

### అప్పటికీ, ఇప్పటికీ అదే తేడా..

నిజానికి.. జేఎన్‌టీయూ (ఏ)లో అప్పటి వీసీ ప్రొ. శ్రీనివాస్‌కుమార్ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నియమితులయ్యారు. 2019లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చినా.. శ్రీనివాస్‌కుమార్‌ను వీసీగానే కొనసాగించారు. ఎవరూ రాజీనామా చేయాలని కోరలేదు. ఏపీపీఎస్సీ చైర్మన్‌గా ఉదయ్‌భాస్కర్ కూడా 2015లో నియమితులైనా.. ఆరేళ్లపాటు చైర్మన్ పదవీ కాలం పూర్తయ్యే వరకు ఆయన పదవిలో కొనసాగారు. కానీ, టీడీపీ ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకంగా వైస్‌ఛాన్సలర్లనే తప్పుకోమనే సంస్కృతికి తెరతీసింది. ప్రజా వ్యతిరేక పాలనను టీడీపీ ప్రభుత్వం తన మార్క్‌గా చూపించేందుకు ఇదే నిదర్శనమని విద్యావేత్తలు భావిస్తున్నారు.

### పదవి కోసం వైఎస్సార్ విగ్రహం తాకట్టు..

ఇక ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఎందరో జీవితాలకు బాటలు వేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహాన్ని ఈ ఏడాది ఆరంభంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఏర్పాటుచేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన మూడో రోజే విగ్రహాన్ని తొలగించాలని టీఎన్ఎస్ఎఫ్ నేతలు, టీడీపీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. విగ్రహం తొలగిస్తే మీరు పదవుల్లో కొనసాగుతారని వీసీ, రిజిస్ట్రార్‌లను హెచ్చరించారు. దీంతో వారు 24 గంటల్లో వైఎస్సార్ విగ్రహాన్ని అధికారికంగా తొలగించారు. అయినప్పటికీ వారిని ఇంటికి పంపేందుకు ఏర్పాట్లుచేయడం గమనార్హం. ఇదిలా ఉంటే.. జేఎన్‌టీయూ (ఏ)లో అధునాతనంగా నిర్మించిన ఆడిటోరియానికి ఎన్టీఆర్ పేరు పెట్టారు. అక్కడే ఎన్టీఆర్ విగ్రహాన్ని సైతం ఏర్పాటుచేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఆ తర్వాత రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ ఎన్టీఆర్ విగ్రహం ఔన్నత్యాన్ని కాపాడారు. కానీ, టీడీపీ మాత్రం ఎస్కేయూలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడాన్ని అందరూ తప్పుపడుతున్నారు.

### ఏయూ వీసీ ప్రసాదరెడ్డి రాజీనామా

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రొ. పీవీజీడీ ప్రసాదరెడ్డి శుక్రవారం రాజీనామా చేశారు. లేఖను గవర్నర్ కార్యాలయానికి పంపించారు. ఆయనతో పాటు రిజిస్ట్రార్ స్టీఫెన్ కూడా తన పదవి నుంచి వైదొలిగారు. వెంటనే ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా ఏయూ అకడమిక్ డీన్‌గా ఉన్న ప్రొ.కిషోర్‌బాబును నియమించారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వాస్తవానికి.. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రసాదరెడ్డికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఒకవైపు స్థానిక టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు ప్రసాదరెడ్డిపై రాజకీయ ఆరోపణలు ఎక్కుపెట్టగా.. మరోవైపు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ నుంచి ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుంచి ఫోన్లుచేసి రాజీనామా చేయాలని ఒత్తిడి చేశారు. రాజీనామా చెయ్యకపోతే దాడులకు తెగబడతామని పార్టీ శ్రేణులు సైతం హెచ్చరించాయి. దీనిపై ఆయన మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బెదిరింపులకు పాల్పడింది హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే, ఏయూలోని వీసీ కార్యాలయం వద్ద నిత్యం నిరసనల పేరుతో టీడీపీ నేతలు, కార్యకర్తలు హడావుడి చేస్తూనే ఉన్నారు. పలుమార్లు వీసీని అడ్డుకోడానికి ప్రయత్నించారు.

# విద్యా, వసతి దీవెనలకు మంగళం!

**-షెడ్యూల్ ప్రకారం జూన్‌లో ఇవ్వాల్సి ఉన్నా ఊసెత్తని ప్రభుత్వం**

**-విద్యా దీవెన కింద సుమారు రూ.708.68 కోట్లు**

**-ఫీజులు చెల్లించకుంటే సర్టిఫికెట్లు ఇవ్వం అంటున్న కాలేజీలు**

దాదాపు 9.44 లక్షల మందికి చెల్లించాల్సిన నిధులపై స్పందన కరువు.. సుమారు 9.55 లక్షల మందికి రూ.600 కోట్ల వసతి దీవెన పైనా అదే తీరు

### తీవ్ర ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

అమరావతి: రాష్ట్రంలో ఐటీఐ నుంచి ఐఐటీ, వైద్య విద్య వరకు చదువుకునే విద్యార్థులకు చెల్లించాల్సిన విద్యా దీవెన, వసతి దీవెనపై సర్కారు స్పందన కరవైంది. గత ప్రభుత్వం ఏటా మూడు నెలల (త్రైమాసికం)కు ఒకసారి జగనన్న విద్యా దీవెన చెల్లించగా, ఆరు నెలలకు ఒకసారి జగనన్న వసతి దీవెన చెల్లించేది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ రెండో వారంలో దాదాపు 9.44 లక్షల మంది విద్యార్థులకు జనవరి- ఏప్రిల్ నెలలకు విద్యా దీవెన కింద రూ.708.68 కోట్లు జమ చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థుల భోజన, వసతి ఖర్చుల కోసం ప్రతి విద్యా సంవత్సరం జూన్‌లో, ఆ తర్వాత ఏప్రిల్లో రెండు వాయిదాల్లో జగనన్న వసతి దీవెన అందించేవారు. ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర విద్యార్థులకు రూ.20 వేల చొప్పున చెల్లించేవారు. అయితే, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనా, ప్రభుత్వం ఫీజులను ఇప్పటి వరకు విడుదల చేయలేదు. దీంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇకపై విద్యార్థులు కట్టే ఫీజులను నేరుగా కళాశాలల ఖాతాల్లోనే జమ చేస్తామని కొత్త ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ముగిసిన విద్యా సంవత్సరం ఫీజులపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం ద్వారా వాటికి మంగళం పాడినట్టేనని తెలుస్తోంది. పేద విద్యార్థుల చదువులకు బాసటగా నిలుస్తూ నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించేందుకు గత జగన్ ప్రభుత్వం విద్యా దీవెన పథకాన్ని ప్రారంభించింది. క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ వచ్చింది. ఈ క్రమంలో 2023 అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను మార్చి ఒకటో తేదీన విద్యార్థులు-తల్లుల ఉమ్మడి ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు జనవరి-ఏప్రిల్ మాసాలకు చెల్లించాల్సిన నిధులపై ఎలాంటి స్పందన లేదు. అలాగే దాదాపు 9.55 లక్ష మంది విద్యార్థులకు వసతి దీవెన కింద ఇవ్వాల్సిన సుమారు రూ.600 కోట్లపై ఎలాంటి నిర్ణయం ప్రకటించ లేదు.

### విద్యా దీవెనపై 93 శాతం మంది చదువులు

రాష్ట్రంలో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సుల్లోని 93 శాతం మంది విద్యార్థులు 'విద్యా దీవెన' ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకుంటూ చదువుకుంటున్నారు. గత టీడీపీ ప్రభుత్వం కాలేజీ విద్యకు ఫీజు ఎంత ఉన్నా రూ.35 వేలు మాత్రమే చెల్లించేది. ఇక వసతి దీవెన మాటే లేదు. ఫీజుల కోసం నాడు విద్యార్థుల తల్లిదండ్రులు ఇళ

# పాప్ సాంగ్స్ విన్నాడని..

## యువకుడిని బహిరంగ ఉరి తీసిన ఉత్తర కొరియా

దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మానవ హక్కుల నివేదిక ప్రకారం.. ఉత్తర కొరియా అధికారులు కె - పాప్ సంగీతం, చిత్రాలను వింటూ, పంచుకున్నందుకు 22 ఏళ్ల వ్యక్తిని బహిరంగంగా ఉరితీశారు. ఉత్తర కొరియా మానవ హక్కులపై 2024 నివేదికపై ది గార్డియన్ నివేదిక ప్రకారం.. దక్షిణ హ్వాంగ్‌హే ప్రావిన్స్‌కు చెందిన ఒక యువకుడు 2022లో 70 దక్షిణ కొరియా పాటలను వింటూ, మూడు చిత్రాలను వీక్షించి, వాటిని పంచుకున్నందుకు దోషిగా తేలిన తర్వాత ఉరితీయబడ్డాడు. సౌత్ కొరియా పాప్ వీడియోల అంటే కిమ్ జోంగ్ ఉన్‌కు అస్సలు ఇష్టం ఉండదు. వాటిని విషపు క్యాన్సర్‌గా పేర్కొంటారు కిమ్ జోంగ్ ఉన్. అలాంటి సంస్కృతి నార్త్ కొరియాకు పాకకుండా ఉండేందుకు చాలా కఠిన శిక్షలు అమలు చేస్తున్నారట కిమ్ జోంగ్ ఉన్. ఈ క్రమంలోనే "రియాక్షనరీ ఐడియాలజీ, కల్చర్"ను నిషేధించే ఉత్తర కొరియా యొక్క 2020 చట్టాన్ని యువకుడు ఉల్లంఘించాడని ఆరోపించబడింది. దీంతో అతడిని ఉరి తీశారని దక్షిణ కొరియా పేర్కొంది. కాగా 'కొరియన్ డ్రామాలు చూసిన తర్వాత, చాలామంది యౌవనులు, 'మనం ఎందుకు ఇలా జీవించాలి?' "నేను ఉత్తర కొరియాలో జీవించడం కంటే చనిపోవాలని అనుకున్నాను," అని ఫిరాయింపుదారు పేర్కొన్నట్లు ది గార్డియన్ పేర్కొంది. కొరియన్‌లో ప్రచురించబడిన ఈ నివేదికలో 649 మంది ఉత్తర కొరియా ఫిరాయింపుదారుల నుండి పాశ్చాత్య ప్రభావం, కమ్యూనిస్ట్ దేశంలోకి సమాచార ప్రవాహంపై ప్యోంగ్యాంగ్ యొక్క అణిచివేతను వివరించే సాక్ష్యాలు ఉన్నాయి. కిమ్ జోంగ్ ఉన్ నేతృత్వంలోని దేశం యొక్క అధికారులు తరచుగా సంప్రదింపు పేర్లు, వ్యక్తీకరణలు మరియు దక్షిణ కొరియా సంస్కృతిచే ప్రభావితమైన యాస కోసం మొబైల్ ఫోన్‌లను తనిఖీ చేస్తారు. వధువులు తెల్లటి దుస్తులు ధరించడం, వరుడు వధువులను మోసుకెళ్లడం, సన్ గ్లాసెస్ ధరించడం, మద్యం కోసం వైన్ గ్లాసులను ఉపయోగించడం వంటి "రియాక్షనరీ"గా భావించే కార్యకలాపాలు చేస్తే ఉత్తర కొరియాలో కఠినమైన శిక్షకు గురవుతారని నివేదిక పేర్కొంది.

## మూడ్రోజుల పాటు ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన

తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి. చాలా చోట్ల వాతావరణం చల్లగానే ఉన్నా.. వానలు పడలేదు. ఈక్రమంలోనే వాతావరణ శాఖ అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల్లో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలు పడుతాయని సూచించారు. తెలంగాణలో భారీ వర్షాలు పడే చాన్స్ ఉందన్నారు. భాగ్యనగరంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని వెల్లడించారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, కొమురంబీం, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, మహబూబాబాద్, కరీంనగర్, భూపాలపల్లి సహా ములుగు జిల్లాకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే ఏపీలోని పలు జిల్లాలకు కూడా వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అక్కడా మూడ్రోజులు వర్షాలు పడుతాయని చెప్పారు అధికారులు. తేలికపాటి నుంచి.. మోస్తరు వానలు పడతాయని వెల్లడించారు. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అమలాపురం, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, బాపట్ల, గన్నవరం, మచిలీపట్నం, భీమవరం, అన్నవరం ప్రాంతాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నంద్యాల, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. బంగాళాఖతంలో అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణశాఖ వెల్లడించింది. అలాగే ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని తెలిపింది. సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తులో నైరుతి దిశలో ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణశాఖ తెలిపింది. అల్పపీడనం, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వివరించింది.

## రోహిత్, విరాట్‌తో ఫోన్లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ



టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీలో టీమిండియా అద్భుతమైన ప్రదర్శనతో విన్నర్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా గెలిచి కప్‌ను సొంతం చేసుకుంది. భారత్ విజయంతో దేశ ప్రజలంతా సంబరాలు చేసుకున్నారు. దాదాపు 17 ఏళ్ల తర్వాత రెండోసారి కప్‌ను గెలుచుకుంది భారత్. ఈక్రమంలో టీమిండియా ఆటగాళ్లకు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ టీమ్‌ఇండియా ఆటగాళ్లకు స్వయంగా కాల్ చేసిన మాట్లాడారు. ఈ విషయాలను ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేసుకున్నారు. భారత జట్టు ఆటగాళ్లతో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో వరుసగా పోస్టులు పెట్టారు. 'భారత జట్టుతో మాట్లాడి.. టీ20 వరల్డ్ కప్‌లో వారి ఆదర్శప్రాయమైన విజయాన్ని అభినందించాను. టోర్నీ అంతటా వారు అద్భుతమైన నైపుణ్యం, స్ఫూర్తిని ప్రదర్శించారు. ప్రతీ క్రీడాకారుని నిబద్ధత ప్రేరేపిస్తుంది' అని ఎక్స్‌లో మోదీ పోస్టు పెట్టారు. ఇక రోహిత్‌తో మాట్లాడిన ప్రధాని.. 'మీ అద్భుతమైన వ్యక్తిత్వం.. మీ దూకుడు మనస్తత్వం, బ్యాటింగ్ కెప్టెన్సీ భారత జట్టుకు కొత్త కోణాన్ని అందించాయి. మీ టీ20 కెరియర్ ఎంతో గుర్తుండిపోతుంది. ఇవాళ మీతో మాట్లాడినందుకు ఆనందంగా ఉంది' అని రోహిత్‌తో మాట్లాడిన తర్వాత మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. విరాట్ కోహ్లీతో సంభాషించిన మోదీ.. ఆయనతో మాట్లాడినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ఫైనల్‌లో విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్ అద్భుతమన్నారు. కోహ్లీ భారత బ్యాటింగ్‌ను అద్భుతంగా ఎంకరజ్ చేశారనీ.. అన్ని ఫార్మాట్లలో మెరిశారని అన్నారు. టీ20 క్రికెట్ మిమ్మల్ని కోల్పతుందని.. కొత్త తరం ఆటగాళ్లను ప్రేరేపిస్తూనే ఉంటారంటూ విరాట్ కోహ్లీని ఉద్దేశించి మాట్లాడినట్లు ప్రదాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో వెల్లడించారు. అలాగే కోచ్ రాహుల్ ద్రవిడ్ అద్భుతమైన కోచింగ్ ప్రయాణం భారత క్రికెట్‌ను విజయానికి తీసుకెళ్లిందన్నారు. ద్రవిడ్ అంకితభావం, వ్యూహాత్మక అంతర్‌దృష్టి, సరైన ప్రతిభను పెంపొందించడంలో జట్టును మార్చాయని పేర్కొన్నారు. ఆయన అందించిన సేవలకు గాను భారత్ మొత్తం ద్రవిడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. అతను వరల్డ్ కప్‌ను గెలవడంలో ముఖ్యపాత్ర పోషించారనీ.. ఆయన కు అభినందనలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

## మీ తల్లి పేరుతో మొక్కను నాటండి: ప్రధాని మోదీ

ఢిల్లీ: ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 111వ ఎపిసోడ్ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆదివారం పలు అంశాలపై మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం మోదీ పాల్గొన్న తొలి మన్ కీ బాత్ కార్యక్రమం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన్ కీ బాత్ కార్యక్రమం 111వ ఎపిసోడ్ దార్వా మరోసారి మీ ముందుకు వచ్చాను. ఫిబ్రవరిలో చెప్పినట్లుగానే మళ్లీ మీ ముందుకు వచ్చాను. మా ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారు. దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. రుతుపవనాలు రాక ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ఎన్నికల కారణంగా మన్ కీ బాత్ కార్యక్రమం కొన్ని నెలల పాటు ఆగిపోయింది. కానీ దాని లక్ష్యం మాత్రం దేశంలో కొనసాగుతోంది. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే చాలా పెద్దవి. సుమారు 65 కోట్ల మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ విషయంలో తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. ఈరోజు చాలా ప్రాధాన్యం ఉన్న రోజు. మన గిరిజన సోదరసోదరీమణులు ఈరోజును 'హల్ దివాస్'గా జరుపుకుంటారు. వీర్ సిధు, కాన్హూలకు సంబంధించిన రోజు. వారు బ్రిటిష్ వారి వివక్ష చట్టాలు, నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతాలి ప్రజలకు కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నాం. అమ్మ పేరుతో నేను ఒక మొక్క నాటాను. మీరు మీ తల్లితో లేదా, మీ అమ్మ పేరుతో మొక్కను నాటండి' అని అన్నారు.

# 'రింగు' భూసేకరణలో వందల ఎకరాలు మిస్!

### అలైన్‌మెంట్ పరిధిలోనే ఉన్నా వివరాల నమోదు మరిచిన అధికారులు

### భూపరిహారం చెల్లింపు వేళ 460 ఎకరాలు మిస్ అయినట్లు తాజాగా గుర్తింపు

### వాటికి మళ్లీ భూసేకరణ గెజిట్ నోటిఫికేషన్లు జారీ




హైదరాబాద్: రీజనల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)కు అవసరమైన భూసేకరణలో రెవెన్యూ అధికారులు 460 ఎకరాలను మరిచిపోయారు. అలైన్‌మెంట్ పరిధిలోని ఆ భూమిని భూసేకరణ జాబితాలో చేర్చకుండానే పరిహారం పంపిణీ అవార్డులు పాస్ చేసే కసరత్తు చేపట్టారు. విషయం తెలిసి ఇప్పుడు ఆ మరిచిపోయిన భూమిని సేకరించేందుకు హడావుడి మొదలుపెట్టారు. అందుకు అవసరమైన గెజిట్ నోటిఫికేషన్లను జారీ చేశారు. మిగతా భూసేకరణకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ల తంతు పూర్తి చేసిన 8 నెలల తర్వాత ఇప్పుడు ఈ భూసేకరణ గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేయడం గమనార్హం.

### ఏం జరిగిందంటే..

రీజనల్ రింగురోడ్డులో ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను రెవెన్యూ యంత్రాంగం దాదాపు పూర్తి చేసింది. అలైన్‌మెంట్ పరిధిలోకి వచ్చిన భూములు ఇక రీజనల్ రింగురోడ్డు కోసం ఉపయోగించేందుకు కేంద్ర ప్రభుత్వ అదీనంలోకి వచ్చాయంటూ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. భూపరిహారాన్ని నిర్వాసితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు గ్రామాలవారీగా అవార్డులు పాస్ చేసేందుకు సిద్ధమైంది.ఎఈ క్రమంలో తాజాగా భూముల వివరాలు పరిశీలిస్తుండగా అలైన్‌మెంట్ పరిధిలోకి వచ్చిన భూముల్లో కొన్ని భూసేకరణ తుది జాబితాలోంచి మిస్ అయ్యాయని అధికారులు గుర్తించారు. నర్సాపూర్ 'కాలా' పరిధిలో 360 ఎకరాలు, గజ్వేల్ 'కాలా' పరిధిలో మరో 100 ఎకరాలు ఇలా గల్లంతైనట్లు తేల్చారు. అయినప్పటికీ గతేడాది భూసేకరణకు సంబంధించి రెండు గెజిట్ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఇప్పుడు ఆ గెజిట్ నోటిఫికేషన్ల గడువు కూడా తీరిపోయింది.

### మళ్లీ కొత్తగా నోటిఫికేషన్ల జారీ

సేకరించాల్సిన భూములను నోటిఫై చేస్తూ గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేస్తారు. ఇందులో 3ఏ, 3డీలు కీలకమైనవి. గ్రామం పేరు, సర్వే నంబర్లు, భూమి పరిమాణం వివరాలు తెలుపుతూ మూడు రోజుల క్రితం 3ఏ గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేశారు. నర్సాపూర్, గజ్వేల్ కాలాలకు సంబంధించి విడివిడిగా రెండు నోటిఫికేషన్లు విడుదల చేశారు. వీటిపై అభ్యంతరం ఉన్న వారు 21 రోజుల్లో తమ అభ్యంతరాలను ఆయా 'కాలా'లకు సంబంధించిన ఆర్డీఓ కార్యాలయాల్లో అందజేయాల్సిందిగా కోరారు. ఆ తర్వాత భూ యజనమానుల పేర్లతో 3డీ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. వాటి తర్వాత గ్రామ సభలు నిర్వహిస్తేగానీ ఆయా గ్రామాల్లో భూసేకరణకు వీలుండదు. ఇలా ఇంకేమైనా గ్రామాల్లోనూ భూముల వివరాలు గల్లంతయ్యాయేమోనని అధికారులు రికార్డులు పరిశీలిస్తున్నారు.

# వానాకాలం.. జబ్బులతో జాగ్రత్త..!

వర్షాకాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలా వరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడే వారికి, వృద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమలు విజృంభణ, బెడద నుంచి బయట పడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. ఈ కాలంలో వాతావరణం మారడమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలా ఎక్కువ. పైగా, అప్పటికే ఉన్న కొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు. ఈ కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే, సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమవుతాయి. డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే?. ఈ కాలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తపర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి గూడాలకు గూడాలే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలా ఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్య సేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ.



### హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీ

భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. తక్కువ ఖర్చుతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టు పెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు. దోమలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఈ కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు. దోమల లార్వాలు నిర్దిష్టంగా ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటి విస్తరణకు విరుగుడు చేయవచ్చు. తద్వారా మలేరియా, డెంగ్యూ మరణాలను తగ్గించుకోవచ్చు. ప్రభుత్వాలు అధునాతనంగా కనిపెట్టిన ఈ పరిశోధనా విధానాలను సద్వినియోగపరచుకొని దోమలను వేటాడుతూ లార్వా దశలోనే మట్టు పెట్టగలిగితే మనం అనేక జబ్బులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని సీజనల్ జబ్బులు మరియు తీవ్రమైన జబ్బులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలం. ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పని కాకపోయినప్పటికీ మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పర్చడానికి చిత్త శుద్ధితో వ్యవహరించాల్సి ఉంది.

# పార్లమెంట్లు దారి తప్పుతున్నాయ్..!

ప్రజా సంక్షేమ కేంద్రాలు, చట్ట శాసన సభలుగా పార్లమెంటరీ వ్యవస్థలు చేస్తున్న అపార కృషికి స్పందనగా సాధారణ మానవాళి కృతజ్ఞతలు తెలియజేయడానికి పార్లమెంటరీ వేదికలు ఉపకరిస్తున్నాయి. పార్లమెంటరీ వ్యవస్థలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని కూడా సూచనలు చేయడం జరుగుతుంది. 1889 జూన్ 30 ఉద్భవించిన "ఇంటర్-పార్లమెంటరీ యూనియన్(ఐపీయూ)" అంతర్జాతీయ సంఘ కృషికి గుర్తుగా 2018 నుంచి ప్రతి ఏటా జూన్ 30న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ పార్లమెంటరిజమ్ దినోత్సవం" నిర్వహించబడుతున్నది. 135 ఏండ్ల ఘన చరిత్ర కలిగిన ఐపీయూలో 180 దేశాల పార్లమెంట్లకు చెందిన 46,000 మంది పార్లమెంటేరియన్లు సభ్యులుగా ఉండడం విశేషం. అన్ని వర్గాల ప్రజలకు పార్లమెంటరీ వ్యవస్థలో సమాన అవకాశాలు కల్పించాలని కోరడం, ప్రజాస్వామ్య విలువలకు పట్టం కట్టడం, శాంతి నెలకొల్పడం, లింగ సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ, మైనారిటీ వర్గాల హక్కులు కాపాడడం, యువతకు చోటు ఇవ్వడం, దివ్యాంగులకు సముచిత స్థానం ఇవ్వడం, అవినీతి పాలకుల పంతం పట్టడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికలుగా అంతర్జాతీయ పార్లమెంటరిజం దినోత్సవ సమావేశాలు ఉపకరిస్తాయి.

### ఈ వేదికలు.. ప్రజల గొంతుకలు కావాలి!

ఫ్రెంచ్ భాషలో 'పార్లర్' అనగా 'చర్చించడం (టు టాక్)' అని అర్థం. పార్లమెంటరీ ప్రజాస్వామ్య నియమాలను ప్రపంచ దేశాలు పాటించాలని సూచించడం జరుగుతున్నది. ప్రజాస్వామ్యానికి గుండెకాయలుగా పార్లమెంట్లు సేవలు అందించాలి. ప్రజల గొంతుకలుగా పార్లమెంట్లు పని చేయాలని, ప్రజాహిత నిర్ణయాలను నిష్పాక్షికంగా తీసుకోవాలని, అన్ని వర్గాల ప్రజల సమ్మిళిత సమగ్రాభివృద్ధికి ప్రతిన బూనడానికి వేదికలుగా పార్లమెంట్లు కృషి చేయాలని విశ్వ మానవాళి కోరుకుంటున్నది. ప్రజాస్వామ్యానికి పడుతున్న తూట్లు, బడుగులకు ప్రాతినిధ్యం కొరవడడం, రాక్షస రాజకీయ క్రీడలు, స్వేచ్ఛా హక్కుకు తలుపులు మూయడం, చట్ట సభలు డబ్బునోళ్లకే చుట్టాలుగా మారడం, అశాంతి నెలకొన్న సమాజం లాంటి పలు సవాళ్ల నడుమ నేటి పార్లమెంట్లు దారి తప్పుతూ ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కడం కొనసాగుతోంది.



### క్రిమినల్ కేసుల్లో మన ఎంపీలు

భారత పార్లమెంటరీ వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుగా నిరక్షరాస్యత, పేదరికం, అనంత అవినీతి, లింగ వివక్ష, అసమానతల అగాధాలు, ఉగ్రవాదం, నిరుద్యోగం, ప్రాంతీయ వాదనలు, కులమత వివక్షలువిబేధాలు, డ్రగ్స్ దుర్వినియోగాలు, మహిళలపై హింస, కోరలు చాస్తున్న కాలుష్యం లాంటి అంశాలు అనాదిగా నిలుస్తున్నాయి. 17వ పార్లమెంట్‌లోని రెండు సభల్లోని 776 ఎంపీల్లో 306 మంది (40 శాతానికి పైగా) ఎంపీలపై క్రిమినల్ కేసులు (మర్డర్లు, మానభంగాలు, కిడ్నాపులు, మహిళల పట్ల హింస లాంటి అభియోగాలు) నమోదు కాగా వాటిలో 194 (25 శాతం) మందిపై కేసులు తీవ్రమైనవిగా గుర్తించారు. మన ఎంపీల సగటు ఆస్తులు 38 కోట్లుగా ఉండగా అందులో 53 మంది (7 శాతం) బిలియనీర్లు ఉన్నారు. 2024 లో నేడు కొలువు తీరిన 18వ లోకసభలో ఎంపికైన 543 మంది ఎంపీల్లో 251 మంది (46 శాతం) ఎంపీలపై క్రిమినల్ కేసులు, 31 శాతం ఎంపీలపై తీవ్రమైన ఆరోపణలు నమోదు అయ్యాయని తెలుస్తున్నది. దాదాపు సగం మంది పార్లమెంట్ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు కావడం, ధన బలం గెలుపును నిర్ణయించడం, కండబలం పార్లమెంటరీ స్ఫూర్తికి తూట్లు పొడవడం జరుగుతున్న నేపథ్యంలో భారత పార్లమెంట్ ప్రజల పక్షపాతిగా సేవలు అందిస్తుందనే విశ్వాసాన్ని కోల్పోవడం జరుగుతోంది. ప్రజాస్వామ్యం పరిహాసం పాలు కావడం, అధికారం స్వార్థ ప్రయోజనాలకు నెలవుగా మారడంతో పార్లమెంటరీ వ్యవస్థలపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోవడం ప్రమాదకర పరిణామంగా భావించాలి. పార్లమెంటరీ వ్యవస్థలు ప్రజాభిప్రాయాలకు పట్టం కట్టాలని, అసలైన నాయకులే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావాలని ఓటర్లు అభిప్రాయపడే రోజులు రావాలని కోరుకుందాం.

# ఓడించింది ప్రజలు.. ఈవీఎంలు కాదు!

ఓటింగ్ మిషన్లను మ్యానిపులేట్ చేసి, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇందుకు ఎలన్ మస్క్ ఓటింగ్ మిషన్లపై వెలిబుచ్చిన అభిప్రాయాలు ప్రామాణికమని కాంగ్రెస్ నాయకులు నిర్లజ్జగా ప్రకటనలు గుప్పించడం శోచనీయం. అసలు ఎలన్ మస్క్ ఎవరు? ఈవీఎంల పరిజ్ఞానంపై అతని నైపుణ్యత ఏమిటి? భారతీయ శాస్త్రవేత్తలు తయారు చేసిన పరికరాలపై అతని వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోవాలా? 'ఎద్దు ఈనిందంటే గాటిన కట్టేయమన్న' చందంగా ఉంది అతని వ్యాఖ్యలపై మన నాయకుల సమర్థనని చూస్తే.. ఈవీఎంలపై ఇంత పెద్దు ఎత్తున రచ్చ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, 2004 ,2009, పార్లమెంట్ ఎన్నికల్లో, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఈవీఎంల ట్యాంపరింగ్‌తోనే అధికారంలోకి వచ్చిందా? అని సామాన్య వ్యక్తి ప్రశ్నిస్తే నాయకులు ముఖం ఎక్కడ పెట్టుకుంటారు? మొన్న ఎన్నికల్లో 232 లోక్‌సభ సీట్లను ఈ మిషన్ల ద్వారానే ఇండియా కూటమి గెలుచుకున్నది కదా 'మేము తప్పుడు పనులు చేసి ఎన్నికల్లో గెలిచాం' అని ముందు ఈ నాయకులు ప్రకటిస్తారా? అలా ప్రకటించిన తర్వాత ఈవీఎంల సాంకేతికతపై కమిటీ వేయమని డిమాండ్ చేయాలి.

### ఈవీఎంల పనితీరు రుజువయ్యింది కదా?

వాస్తవంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల చరిత్రను పరిశీలిస్తే- 1989లో నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 కి సవరణ చేసి, బ్యాలెట్ పేపర్ స్థానంలో ఓటింగ్ మిషన్లను ఏర్పాటు చేయడానికి పార్లమెంట్ ఆమోదం పొందింది. 1982లో మొదటిసారిగా కేరళ రాష్ట్రంలోని' పారా ఉయ్యూరు' అసెంబ్లీ స్థానంలో కొన్ని పోలింగ్ స్టేషన్లో ఈ యంత్రాలను ప్రవేశపెట్టి, ఆశించిన ఫలితాలను నిపుణులు రాబట్టుకున్నారు. మే 2001న తమిళనాడు, పాండిచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారానే ఎన్నికలు జరిగాయి. 2004 పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలను ఉపయోగించి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పడింది. 2009లో యూపీఏ ప్రభుత్వం రెండోసారి ఈవీఎంల పనితీరుతోనే అధికారంలో కొనసాగింది. వీటి తయారీలో ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈసీఐఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బిఇఎల్) నిపుణుల కృషి అనిర్వచనీయం. ఇవి ఎటువంటి ఎలక్ట్రానిక్ డివైస్‌లకు సంబంధం లేకుండా బ్యాటరీ సహాయంతో పనిచేస్తాయి. సుప్రీంకోర్టు ఆదేశంతో ఎలక్షన్ కమిషన్ వివిధ పార్టీల రాజకీయ నాయకుల సమక్షంలో ట్రైల్ రన్ కూడా చేపట్టింది. ప్రపంచంలోని ఏ టెక్నాలజీ కూడా మనదేశంలోని ఓటింగ్ మిషన్ల పనితీరును మార్చలేదని రుజువుచేసింది.

### బీజేపీ గెలిస్తే.. ఈవీఎంలు తప్పా?

అక్రమ పద్ధతుల్లో ఎన్నికల్లో గెలుస్తూ, దేశాన్ని పందికొక్కుల్లా దోచుకుని, తిన్నది ఎవరో ఈ దేశ ప్రజలకు బాగా తెలుసు. పది సంవత్సరాలు యూపీఏ ప్రభుత్వం అధికారంలో కొనసాగిన రోజుల్లో ఎన్ని కుంభకోణాలు చోటుచేసుకున్నాయో.. దేశ ప్రజలకు తెలియదా? ఆర్థిక వ్యవస్థ కకావికలం చేసి చివరికి బంగారాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకునే పరిస్థితిని ఈ దేశం ఎదుర్కొన్నది. 'బీజేపీ ఓడితే ప్రజాస్వామ్యం గెలిచినట్లు, బీజేపీ గెలిస్తే ఓటింగ్ మిషన్లలో తప్పులున్నట్లు' ఇది బీజేపీ వ్యతిరేక పార్టీ నాయకుల ఉవాచ! మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు రాత్రింబవళ్లు కష్టపడి ఎంతో ఓపికతో, ఏడు విడతల్లో ఎన్నికలను నిర్వహించారు. పార్టీల ఏజెంట్ల ముందు ఇదే ఓటింగ్ మిషన్లతో ఎన్నికలు నిర్వహిస్తారు.' మాక్ పోల్' తర్వాత ఓటింగ్ మిషన్‌లోని ఓట్లను తొలగిస్తారు.

ఈ ప్రక్రియ అంతా కూడా పార్టీ ఏజెంట్ల సమక్షంలోనే జరుగుతుంది. ఎన్నికలు పూర్తయిన తర్వాత ఫాం- 17సి ఫైల్ చేసి, పోలింగ్ స్టేషన్‌లో వాడిన ఓటింగ్ మిషన్ల న

# ఫ్లిప్‌కార్ట్ కళ్లుచెదిరే ఆఫర్..

: ప్రముఖ ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్ మరోసారి మొబైల్ లవర్స్‌ను ఆకట్టుకునేందుకు సిద్ధమైంది. బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ 5పై భారీ ఆఫర్ ప్రకటించింది. ఇప్పుడు మీరు ఈ ఫోన్‌ను రూ.7-8 వేల రేంజ్‌లో కొనుగోలు చేయవచ్చు. 4 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ఉన్న ఈ ఫోన్ ధర రూ.8199. సేల్‌లో ఫోన్‌పై రూ.1,000 ఫ్లాట్ తగ్గింపు లభిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కార్డ్ ద్వారాలావాదేవీ చేయడంపై మీరు ఈ డిస్కౌంట్ పొందుతారు. దీని ద్వారా మీరు ఫోన్ రూ.7199కి మీ సొంతం చేసుకోవచ్చు. ఫోన్ కొనుగోలు చేసే ముందు ఫ్లిప్‌కార్ట్‌లో ఉన్న ఆఫర్ల గురించి ఒకసారి తెలుసుకోండి. స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసేందుకు ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ కార్డ్ ఉపయోగించినట్లయితే 5 శాతం క్యాష్‌బ్యాక్‌తో పొందవచ్చు. మీరు ఈ ఫోన్‌ని నెలవారీ రూ. 289తో కూడా కొనుగోలు చేయవచ్చు. వీటన్నింటితో పాటు ఫస్ట్ ఫ్లిప్‌కార్ట్ లావాదేవీపై వినియోగదారులకు 50 రూపాయల తక్షణ తగ్గింపు కూడా ఇస్తోంది. ఈ ఫోన్‌లో 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరాతో పాటు అనేక లేటెస్ట్ ఫీచర్లు ఉన్నాయి.

### మోటో నుంచి బడ్జెట్ ఫోన్.. తక్కువ ధరకే అదిరిపోయే ఫీచర్లు!

5 మొబైల్ 15 అక్టోబర్ 2023న విడుదలైంది. ఫోన్ 6.70-అంగుళాల టచ్‌స్క్రీన్ డిస్‌ప్లేతో 1600ఐ720 పిక్సెల్‌ల రిజల్యూషన్‌తో వస్తుంది. ఈ ఫోన్‌లో ఆక్టా-కోర్ 85 ప్రాసెసర్ ఉంటుంది. ఇందులో ఇంటర్నల్ స్టోరేజ్ ఉంటుంది. 13 ఆధారంగా 5.1లో రన్ అవుతుంది. 5000 నాన్-రిమూవబుల్ బ్యాటరీతో పనిచేస్తుంది. ఇది 25 వాట్ల ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ ఇస్తుంది. కెమెరాల గురించి చెప్పాలంటే ఇందులో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ బ్యాక్ కెమెరా, 2 మెగాపిక్సెల్ కెమెరాను కలిగి ఉన్న డ్యూయల్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. ఇది సెల్ఫీల కోసం 8 మెగాపిక్సెల్ సెన్సార్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. ఇది డ్యూయల్ సిమ్ మొబైల్. దీన్ని బ్లాక్, సిల్వర్ కలర్ ఆప్షన్స్‌లో కొనుగోలు చేయవచ్చు.

### ఓ మై గాడ్.. రెడ్‌మీ కిరాక్ ఫోన్.. అతి తక్కువ ధరకే!

05 స్మార్ట్‌ఫోన్‌లో కనెక్టివిటీ కోసం బ్లూటూత్, పోర్ట్ మరియు 3.5%ఎఎ% హెడ్‌ఫోన్ జాక్ వంటి ఎంపికలను పొందుతారు. వీటన్నింటితో పాటు, మీరు ఫోన్‌లో ఫేస్ అన్‌లాక్ ఫీచర్ కూడా పొందుతారు. ఫోన్‌లో యాంబియంట్ లైట్ సెన్సార్, సెన్సార్‌లలో యాక్సిలరోమీటర్, ప్రాక్సిమిటీ సెన్సార్, ఫింగర్‌ప్రింట్ సెన్సార్ ఉన్నాయి.

# బాటలు వారుతున్న ఐటి కోట



నిన్నమొన్నటి వరకూ ఉద్యోగాలకు కేరాఫ్ అడ్రస్ సాఫ్ట్‌వేర్ రంగం. గత మూడు దశాబ్దాలుగా నిరుద్యోగులకు కల్పవృక్షంలా మారి, లక్షలాది మందికి ఈ రంగం ఉపాధి చూపించిందనడంలో సందేహం లేదు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగమంటే లక్షల్లో జీతం. లగ్జరీ జీవితం. అంబాజీపేట నుంచి అమెరికా వరకూ యువతకు బాటలు వేసింది ఈ సాఫ్ట్‌వేర్ రంగమే అంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు డిగ్రీ అంటే బిఎ, బికాం, బిఎస్‌సి అనేవారు. కానీ ఆ తర్వాత డిగ్రీకి బిటెక్ పర్యాయపదంలా మారిపోయింది. అమెరికాలో ఉద్యోగాలు అందిపుచ్చుకుని, అక్కడే గ్రీన్ కార్డు సంపాదించి స్థిరనివాసం ఏర్పరచుకున్నవారి సంఖ్య యాభై లక్షల పైచిలుకే. అగ్రరాజ్యంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న ఇతర దేశస్థులలో భారతీయుల సంఖ్యే అధికం. అయితే కరోనా తదనంతర పరిణామాల్లో అనేక ఇతర దేశాల మాదిరిగానే అగ్రరాజ్యం కూడా ఒడిదుడుకులకు లోనైంది. దాని ఫలితం సాఫ్ట్‌వేర్ రంగంపైనా పడింది. 2020లో మొదలై, దాదాపు రెండేళ్లపాటు కొనసాగిన కరోనా కారణంగా లాక్‌డౌన్ విధించడంతో అనేక ఐటి కంపెనీలు మూతబడ్డాయి. ఈ పరిశ్రమలకు చేయూతనిచ్చేందుకు అక్కడి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించింది. దరిమిలా సదరు కంపెనీలు భారీయెత్తున నియామకాలు చేపట్టాయి. ఆర్డర్లు అందిపుచ్చుకున్నాయి. కానీ, ఇదే సమయంలో ప్రభుత్వం ప్యాకేజీలను ఉపసంహరించుకోవడంతో ఐటీ పరిశ్రమల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గిపోవడం, బ్యాంకులు భారీగా వడ్డీ రేట్లను పెంచడం, మునుపటి మాదిరిగా ఆర్డర్లు రాకపోవడంతో ఐటి పరిశ్రమల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగ తయారైంది. చేయాల్సిన పని కంటే పని చేసేందుకు కంపెనీల్లో ఉన్న ఉద్యోగుల సంఖ్య ఎక్కువకావడంతో యాజమాన్యాలు ఉద్యోగాల్లో కోత విధించడం మొదలుపెట్టాయి. దీని ప్రభావం భారతీయులపైనే ఎక్కువ పడిందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అమెరికాలో డాలర్లలో సంపాదించుకోవచ్చనే ఆశతో మన దేశస్థులు ఏటా భారీ సంఖ్యలో ఆ దేశానికి పయనమవుతూ ఉంటారు. ఎంఎస్ వంటి కోర్సులు చేసి, అక్కడే ఉద్యోగాలు సంపాదించుకుని, స్థిరపడుతున్నవారి సంఖ్య లక్షల్లో ఉంటుంది. ఒక్క 2022- 23 సంవత్సరంలోనే ఇలా రెండు లక్షల మంది అమెరికాకు వెళ్లినట్లు అంచనా. వీరిలో తెలుగు విద్యార్థుల సంఖ్య యాభైవేలకు పైగానే ఉంటుంది. ఇలా వెళ్లినవారిలో నూటికి 85 మందికి అక్కడే ఉద్యోగాలు కూడా లభించేవి. కానీ ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో అమెరికాలో భారతీయ నిరుద్యోగుల సంఖ్య రానురాను పెరిగిపోతోంది. అమెరికాలో ఉండలేక, స్వదేశానికి తిరిగి రాలేక నిరుద్యోగులు సతమతమవుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. పొట్ట పోషించుకునేందుకు రెస్టారెంట్లు, గ్యాస్ స్టేషన్లలో పని చేస్తూ కాలక్షేపం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మన దేశంలోనూ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఏమీ లేకపోవడం గమనార్హం. ఐటి రంగంలో ఈ ఏడాది జనవరినాటికి 50 వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ అయినట్లు అంచనా. అయితే రెండేళ్ల క్రితంనాటి నియామకాలతో పోలిస్తే 60 శాతం తగ్గినట్లు ప్రముఖ ఉద్యోగ కల్పన సంస్థ లింక్ డిన్ సర్వేలో తేలింది. చిన్నా చితకా ఉద్యోగుల కంటే భారీ వేతనాలు అందుకుంటున్న ఉద్యోగులపైనే ఎక్కువగా వేటు పడుతోంది. ఆర్థికభారం తగ్గించుకోవాలన్న యాజమాన్యాల ఆలోచనే దీనికి కారణం. కేవలం ఐటి సంస్థలే కాదు, హెచ్‌ఎస్‌బిసి, మోర్గాన్ స్టాన్లీ, నైకే, టెస్లా వంటి ఐటీయేతర బడా కంపెనీల్లోనూ ఉద్యోగాల కోత భారీగానే ఉండటం ఆందోళనకరం. ఈ పరిణామానికి కృత్రిమ మేధను కూడా ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. నిన్నమొన్న కళ్లు తెరిచిన ఈ సాంకేతిక పరిజ్ఞానం ఒక్కొక్క రంగాన్ని కబళిస్తూ లక్షల సంఖ్యలో ఉద్యోగాలను కొల్లగొడుతోంది. ఉద్యోగులకు వేతనాల రూపేణా లక్షలాది డాలర్లు వెచ్చించే బదులు కృత్రిమ మేధను అందిపుచ్చుకుంటే పని సులువవుతుందనే ధోరణి ఐటి కంపెనీల యాజమాన్యాలలో ప్రబలింది. నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్తగా అధికారంలోకి వచ్చే ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి చేయూతనిస్తే ఐటితో పాటు ఇతర రంగాలు కూడా కోలుకునే అవకాశాలు ఉన్నాయని కంపెనీల యాజమాన్యాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పన్నుల రూపం లో ఆర్థిక వ్యవస్థకు ఆలంబనగా నిలిచే లక్షలాది ఉద్యోగులు ఏ దేశానికైనా కీలకమే. భారత దేశంలోనూ తాజాగా అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం రూపొందించే నూతన పారిశ్రామిక విధానంపైనే నిరుద్యోగులు గంపెడాశలు పెట్టుకున్నారు. వారి ఆశలు నెరవేరే దిశగా నూతన విధానాల రూపకల్పనతో పారిశ్రామిక సంస్థలకు ఊతమిచ్చి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# పార్టీ ఎమ్మెల్యేలకు జనసేన అధినేత పవన్ దిశా నిర్దేశం

## అసెంబ్లీ వ్యవహారాలు, సభా నియమావళిపై జనసేన ఎమ్మెల్యేలకు అవగాహన

అమరావతి: జనసేన నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో ఎక్కువ శాతం శాసనసభ వ్యవహారాలకు కొత్తవారేనని, ఇక్కడి నుంచి తొలి 100 రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపైనే దృష్టిపెట్టాలని పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. శాసనసభ వ్యవహారాలకు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలకు జనసేన పార్టీ మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. విజయవాడలోని ఉప ముఖ్యమంత్రి అధికారిక క్యాంప్ కార్యాలయంలో పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీ తరుపున గెలిచిన ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాలు, సభ నియమావళిని ఎమ్మెల్యేలకు వివరించారు. పవన్ మాట్లాడుతూ.. జనసేన నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించామని, ఈ కార్యక్రమం అయిన తరవాత మీరు నియోజకవర్గస్థాయిలో అభినందన కార్యక్రమాలు చేపట్టి మీ గెలుపు కోసం తోడ్పడిన కూటమి, జనసేన నాయకులను అభినందించండి అని ఎంపీలు, ఎమ్మెల్యేలకు సూచించారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల, దుర్గేష్ పాల్గొన్నారు. కాగా, బుధవారం నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టబోతున్నట్లు ప్రకటించిన పవన్‌కళ్యాణ్ మంగళవారం ఎమ్మెల్యేల సమావేశంలో ప్రత్యేక మాలధారణతో కూడిన పసుపు వ్రస్తాలు ధరించి పాల్గొన్నారు.

### శాఖల వారీగా శ్వేతపత్రాలు విడుదల

వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం దెబ్బతిందని, వ్యవస్థలు ఎలా నాశనమయ్యాయో వివరిస్తూ.. కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తామని పవన్ చెప్పారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లోని వివిధ స్థాయి ఉద్యోగుల సంఘాల నేతలు మంగళవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో వేర్వేరుగా కలిసి తమ సమస్యలు గురించి పవన్‌కు వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, తాను వెంటనే అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను గానీ.. ఉద్యోగుల వేదన వింటానని, వారి సూచనలను స్వీకరిస్తానని పవన్ చెప్పారు.

# రేషన్ షాపులు ద్వారానే పంపిణీ

## -అరకు కాఫీ అవుట్‌లెట్ల విస్తరణ

## -గిరిజన విద్యాలయాల్లో బాలికల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

## -గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వెల్లడి

అమరావతి: గిరిజన ప్రాంతాల్లో ఇకపై ఇంటి వద్దకు రేషన్ సరకులు రావు. గిరిజనులు రేషన్ షాపులకు వెళ్లి తెచ్చుకోవాల్సిందే. రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ విషయం వెల్లడించారు. మంత్రి మంగళవారం గిరిజన సంక్షేమ శాఖపై సమీక్ష చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇంటింటికీ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేస్తామని, ఇకపై రేషన్ షాపుల ద్వారానే సరుకులు పంపిణీ చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో ఇంటింటికి రేషన్ అందించే మొబైల్ డిస్పెన్సరీ వాహనాలు (ఎండీయూ) వల్ల సమస్యలు ఉన్నాయన్నారు. అందువల్ల గిరిజనుల సౌలభ్యం కోసం ఏజెన్సీలోని 962 రేషన్ డిపోల ద్వారానే సరుకులు అందిస్తామని చెప్పారు. అంతర్జాతీయ గుర్తింపు కలిగిన అరకు కాఫీ అవుట్‌లెట్‌లను పెద్ద ఎత్తున విస్తరించి, డిమాండ్‌ను మరింతగా పెంచుతామన్నారు. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) అందించే తేనె, ఇతర ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి పెడతామని చెప్పారు. జీసీసీ పరిధిలోని 16 పెట్రోల్ బంకులు, 18 గ్యాస్ డిపోలు, 12 సూపర్ మార్కెట్‌ల ద్వారా మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు వస్తున్నాయని, వాటిలో 2 వేలకుపైగా పోస్టులు గిరిజన ప్రాంతాల్లో భర్తీ అవుతాయని చెప్పారు. దీంతో గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరుతుందన్నారు. గిరిజన పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం 554 ఏఎన్ఎంలను డిప్యుటేషన్‌పై నియమిస్తున్నట్టు తెలిపారు. గిరిజన వసతి గృహాల్లో స్టడీ అవర్స్ పెడతామన్నారు. గిరిజన విద్యాలయాల్లో బాలికల రక్షణ కోసం ఫిర్యాదుల బాక్స్ పెడతామన్నారు. ఫిర్యాదు చేసిన విద్యార్థిని పేరు గోప్యంగా ఉంచుతామని, వేరే ప్రాంత అధికారులతో విచారణ చేయిస్తామని చెప్పారు. గిరి శిఖర గ్రామాల ప్రజలకు తక్షణ వైద్య సేవల కోసం ఫీడర్ అంబులెన్స్‌లు, ప్రసవం అనంతరం సురక్షితంగా గమ్యానికి చేర్చేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. వంద రోజుల్లో గంజాయికి చెక్ పెట్టేందుకు కృషి చేస్తామని మంత్రి చెప్పారు.

# 5జీ స్పెక్ట్రమ్ వేలం..మొదటి రోజే రూ.11వేల కోట్ల బిడ్లు

5జీ స్పెక్ట్రం వేలం ప్రారంభమైంది. మంగళవారం ప్రారంభమైన ఈ స్పెక్ట్రమ్ వేలానికి మొదటి రోజునుంచే మంచి డిమాండ్ కనిపించింది. రూ.96 వేల,238 కోట్ల విలువ చేసే 10వేల 500 మెగాహెర్జ్ స్పెక్ట్రమ్‌ను కేంద్ర ప్రభుత్వం వేలానికి ఉంచింది. ఈ వేలానికి మొత్తం 5 రౌండ్లలో టెలికాం ఆపరేటర్లు రూ.11వేల కోట్ల రూపాయల బిడ్లు దాఖలు చేశారు. ప్రధాన టెలికాం సంస్థలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిరెటెల్, వోడాఫోన్ ఐడియా వేలంలో పాల్గొన్నాయి. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ మరియు వొడాఫోన్ ఐడియా మరియు ఎంపిక చేసుకున్న మిడ్-బ్యాండ్‌లు, 1800 మరియు 2100 , తమ సంబంధిత 5%+% హెూల్డింగ్‌లను పెంచుకోవడానికి వేలం వేసినట్లు సమాచారం. టెలికాం కంపెనీలు జూన్ 25న ప్రారంభమైన వేలంలో 800 %వీఎఓ, 900 వీఎఓ, 1800 వీఎఓ, 2100 వీఎఓ, 2500 వీఎఓ, 3300 బ్యాండ్‌లపై ఆసక్తి కనబరిచాయని, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ శాఖ వెల్లడించింది. ఈ వేలం కోసం రిలయన్స్ జియో ఇప్పటికే ఈఎండీగా రూ.3,000 కోట్లు, భారతి ఎయిర్‌టెల్ రూ.1,050 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.300 కోట్లు చెల్లించాయి. స్పెక్ట్రమ్ వేలం కోసం రిలయన్స్ జియో గరిష్టంగా 3000 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసింది. జియో ఈఎండీ ఆధారంగా మొత్తం స్పెక్ట్రమ్ విలువలో 37.36 శాతం, భారతి 13.07 శాతం, వొడాఫోన్ ఐడియా 3.73 శాతం కోసం బిడ్ వేయవచ్చని తెలుస్తోంది. పదో విడత స్పెక్ట్రమ్ వేలం జూన్ 25,2024 (మంగళవారం)ప్రారంభమైంది. మొత్తం ఎనిమిది బ్యాండ్ల లో కేంద్ర ప్రభుత్వం ఈ స్పెక్ట్రం వేలం నిర్వహించనుంది. రూ.96,000 కోట్ల విలువైన స్పెక్ట్రమ్ కోసం టెలికాం కంపెనీలైన రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ఈ వేలంలో పాల్గొన్నాయి. 5జీ మొబైల్ సర్వీసులను మరింత విస్తృతం చేసేందుకు టెలికాం కంపెనీలు ఈ స్పెక్ట్రమ్‌ను వినియో గించనున్నాయి. మొబైల్ ఫోన్ సర్వీసుల కోసం ఎనిమిది బ్యాండ్లలో వేలం వేయనున్న స్పెక్ట్ర మ్ బేస్ ధరను కేంద్ర ప్రభుత్వం రూ.96,317 కోట్లుగా ఖరారు చేసింది. జియో ఈఎండీ ఆధారంగా మొత్తం స్పెక్ట్రమ్ విలువలో 37.36 శాతం, భారతి 13.07 శాతం, వొడాఫోన్ ఐడియా 3.73 శాతం కోసం బిడ్ వేయవచ్చని తెలుస్తోంది. ఇవాళ బుధవారం స్పెక్ట్రం వేలం తిరిగి ప్రారంభమవుతుంది. డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికాం వెల్లడించిన వివరాల ప్రకారం మొదటి రోజు జరిగిన స్పెక్ట్రమ్ వేలంలో బిడ్డింగ్‌లు ప్రధానంగా 900,1800 మెగా హెర్జ్ బ్యాండ్‌లలో జరిగాయి. స్పెక్ట్రమ్ వేలం చివరి సారిగా ఆగస్ట్ 2022లో జరిగింది. ఇందులో 5%+%

# నోరూరించే నేరేడు పళ్లు,

మార్కెట్లో ఎక్కడ చూసినా అల్ల నేరేడు పండ్లు కనిపిస్తున్నాయి. నల్లగా నిగ నిగ లాడుతూ నోరు ఊరిస్తున్నాయి. ఏ సీజన్‌లో వచ్చే పండ్లను ఆ సీజన్‌లో తినడం అలవాటు చేసు కోవాలని పెద్దలు చెబుతారు. అసలు అల్ల నేరేడు పళ్లు తింటే లభించే ఔషధ ప్రయోజనాల గురించి తెలుసా? తెలిస్తే మీరు తినకుండా ఉండలేరు. ఇండియన్ బ్లాక్‌బెర్రీ, జామూన్, లేదా జావా ప్లం ఈ పేరుతో పిలిచినా.. రుచి మాత్రం వగరు, తీపి కలయికతో గమ్మత్తుగా ఉంటుంది. మార్కెట్‌నుంచి తీసుకొచ్చిన కాయలను ఉప్పు నీళ్లలో వేసి శుభ్రంగా కడిగిన తరువాత తినాలి. అల్ల నేరేడు పోషకాల గని. ఆరోగ్యకరమైన కొవ్వుల సమ్మేళనం. ఆంథోసైనిన్‌లు, ఫ్లేవనాయిడ్‌లు, పాలీఫెనాల్స్‌తో సహా యాంటీఆక్సిడెంట్లు మెండు. ఇంకా ప్రొటీన్, కాల్షియం, కార్బొహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, విటమిన్ సీ, థయామిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బీ6, విటమిన్ ఏ, పుష్కలంగా లభిస్తాయి. నేరేడు పండు మాత్రమే కాదు, ఆకులు, గింజల్ని ఔషధాలుగా వాడతారు. అల్ల నేరేడు బరువు తగ్గడానికి, రోగనిరోధక శక్తికి, జీర్ణక్రియకు చక్కటి ఔషధంలా పని చేస్తుంది. ఈ పండ్లలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. రకాల ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా అడ్డుకుంటాయి. అలాగే దంతాలు, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి.

### అల్ల నేరేడు- లాభాలు

అల్లనేరేడులో పొటాషియం అధిక స్థాయిలో ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. కాలుష్యంగా కారణంగా దెబ్బతిన్న శ్వాస నాళాలు, ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. వీటిలో ఉండే జింక్, విటమిన్ సీ ఆస్తమా లక్షణాలను తగ్గిస్తాయి. అల్ల నేరేడులో ఉండే సైనైడిన్ వంటి సమ్మేళనాలు కొలన్ కేన్సర్‌ను నిరోధించే శక్తిని కలిగి ఉంటాయి. డయాబెటిక్ రోగులకు నేరేడు పళ్లు చాలా మేలు చేస్తాయి. అధిక మూత్ర విసర్జన, దాహం వంటి డయాబెటిస్ లక్షణాలను తగ్గిస్తాయి. వీటిల్లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండడానికి దోహదం చేస్తుంది. ఈ పండులో జాంబోలిన్ అనే సమ్మేళనం పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చడాన్ని నిరోధించడం ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వీటిల్లోని యాంటాక్సిడెంట్ల సమ్మేళనాలు, విటమిన్ సీ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తికి దోహదం చేస్తాయి. ఫలితంగా చర్మం మెరుస్తుంది. అంతేకాదు చాలాకాలంగా కడుపులో పేరుకుపోయిన మలినాలను బయటకు విస్తర్జిస్తుంది. పేగుల్లో చుట్టుకు పోయిన వెంట్రుకలకు కోసేసి బయటికి పంపే శక్తి నేరేడు పళ్ళకు ఉందని పెద్దలు చెబుతారు. పిండిపదార్థం, కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. కనుక అధిక బరువు ఉన్నవారు కూడా తినవచ్చు. ఇందులోని అంతేకాదు ఫైబర్ కంటెంట్ సరైన జీర్ణక్రియకు దోహదపడి, అనవసరమైన కొవ్వు పెరగకుండా అడ్డుపడుతుంది.

# వామ్మో చిరుత.. నంద్యాల భయం భయం

## నల్లమల పల్లెవాసులను భయపెడుతున్న చిరుతలు నెల రోజుల వ్యవధిలో నలుగురిపై దాడి తాజాగా పచ్చర్లలో ఓ మహిళ చిరుతకు బలి

మహానంది:చిరుత పేరు వినిపిస్తే చాలు నల్లమల అటవీ పరిసర గ్రామాల ప్రజలు హడలిపోతున్నారు. ఒంటరిగా బయటకు వెళ్లాలంటే వణికిపోతున్నారు. రాత్రి వేళల్లో ఏదైనా అరుపులు వినిపిస్తే చాలు తెల్లవార్లు జాగారమే చేయాల్సి వస్తుంది. నంద్యాల-గిద్దలూరు నల్లమల ఘాట్‌రోడ్డులోని పచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మెహరున్నీసాపై తాజాగా చిరుతపులి దాడి చేసి తలను తినేసిన సంఘటన స్థానికులను కలచివేసింది. కట్టెపుల్లల కోసం అటవీ ప్రాంతానికి వెళ్లిన ఆమైపె చిరుతపులి దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఇదిలా ఉండగా మహానందిలోనూ చిరుతపులి సంచారంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నారు. నంద్యాల, ప్రకాశం జిల్లాల సరిహద్దుల్లోని నల్లమల అడవి పరిసరాల్లో ఉన్న గ్రామాల సమీపంలో చిరుతపులులు సంచరిస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే నలుగురు చిరుతపులి దాడిలో గాయపడ్డారు. ఇటీవల అటవీశాఖలోని మూడాకుల గడ్డ ప్రాంతంలో ఉన్న లెపర్డ్ బేస్ క్యాంపులో విధులు నిర్వహించే అజీమ్‌బాషాపై చిరుతపులి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. అనంతరం గిద్దలూరు మార్గంలోని అటవీ చెక్‌పోస్టు వద్ద విధుల్లో ఉన్న ఓ ఉద్యోగిపై దాడి చేసి గాయపరిచింది. రైల్వే పనులకు వచ్చిన ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన పాండవ అనే బాలికపై దాడి చేయగా తలకు తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. శిరివెళ్ల మండల పరిధిలోని నల్లమలలో ఉన్న పచ్చర్ల గ్రామానికి చెందిన షేక్ బీబీ వారం రోజుల క్రితం నిద్రిస్తుండగా చిరుతపులి దాడి చేసి గాయపరిచింది. తాజాగా మంగళవారం అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ షేక్ మోహరున్నీసా కట్టెపుల్లల కోసం వెళ్లగా దాడి చేసి తలను తినేసింది. ఇదిలా ఉండగా పచ్చర్ల సమీపంలోని చిరుతపులిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలతో పాటు బోను ఏర్పాటు చేశామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

### మహానందిలో భయం...భయం..

మహానంది పుణ్యక్షేత్రం పరిసరాల్లో వారం రోజుల నుంచి చిరుతపులి సంచరిస్తున్న విషయం తెలిసిందే. దేవస్థానానికి చెందిన గోశాల, అన్నప్రసాద వితరణ కేంద్రం, పాత వివేకానంద పాఠశాల ప్రాంగణాల్లో చిరుతపులి సంచరిస్తుంది. దీంతో స్థానికులతో పాటు భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. వరుస దాడి ఘటనలు జరుగుతున్నా అటవీశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం బాధాకరం.

## సీఎం రేవంత్? రెడ్డి విజ్ఞప్తి..గడువు పొడిగించిన కేంద్రం

హైదరాబాద్ : స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్రంలో వరంగల్?, కరీంనగర్? నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్ లో ఇప్పటి వరకు 45 పనులు పూర్తయ్యాయి. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్ లో 25 పనులు పూర్తయ్యాయి. రూ. 287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్రానికి తెలియజేశారు. స్టార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కానందున, ప్రజా ప్రయోజనార్థం ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ శనివారం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఈ లేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తుంది. అందుకే వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని సూచించింది.

## పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు

దిల్లీ: పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జులై 6 నుంచి జులై 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేశాఖబ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి , డిప్యూటీ సీఎంలు కనకవర్ధన్ సింగ్ దేవ్, ప్రభాతి పరిదలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలోని అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపుర్, దస్‌పల్లా, జునాగఢ్ రోడ్, సంబల్‌పుర్, కేందుజుహర్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్‌బీ గుణుపుర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్ కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యా దర్శన్, బహుదా యాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వే స్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫకువాల్ తెలిపారు. రైల్వేశాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు వేర్వేరు రథాల్లో చేరుకుంటారు. ఆషాడ శుక్లపక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురు చూస్తుంటారు. ఆ రోజున పెద్దమొత్తంలో రైళ్లు నడపాలని అధికారులు భావిస్తున్నారు.

## ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ

రాష్ట్రంలో యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టీ హరీశ్‌రావు ఆదివారం నాడు రాష్ట్ర శాసనసభ సమావేశాల ప్రక్రియను ప్రారంభించారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై ఒత్తిడి తేవాలి. నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి నిజమైన డిమాండ్ల కోసం గాంధీ ఆస్పత్రిలో నిరాహార దీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్‌ను పార్టీ విద్యార్థి నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. నిరాహార దీక్ష చేస్తున్న నాయకుడి ఆరోగ్యం క్షీణించడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాయక్‌ను ప్రత్యక్షంగా సందర్శించి నిరుద్యోగ యువత సమస్యలపై ఆయనతో చర్చలు జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా నిరుద్యోగుల పక్షాన బీఆర్ ఎస్ పోరాటం చేస్తుందన్నారు. వారం రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న నాయక్‌కు నిరసనను విరమించాలని విజ్ఞప్తి చేస్తూ, నిరుద్యోగుల డిమాండ్ల సాధనకు బీఆర్ఎస్ తరపున పోరాటానికి సంఘీభావం తెలిపారు. లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం నిరాశగా మిగిలిపోయిందని, వారి పక్షాన ప్రొఫెసర్ కోదండరాం, రియాజ్, బల్మూరి వెంకట్, ఆకునూరి మురళి వంటి నాయకులు గళమెత్తాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిరసనకు దిగిన నిరుద్యోగ యువకులను రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నేతలు పరామర్శించి, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధిష్టానం తన హామీలను గాలికి విసిరింది. ఎన్నికలు జరిగి ఏడు నెలలు గడుస్తున్నా, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని, ప్రభుత్వం గ్రూప్ 1 కింద అర్హతను 1:50 నుండి 1:100కి పెంచాలని డిమాండ్ చేశారు, తద్వారా నోటిఫై చేసిన ఉద్యోగాల కోసం ఎక్కువ మంది ఔత్సాహికులు పోరాడేందుకు వీలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు తూట్లు పొడుస్తోంది

హైదరాబాద్ బంజారా లెక్ వ్యూ లో మన్ కీ బాత్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు తూట్లు పొడుస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని, ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని చట్టాలకు పాతర వేసి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపూరిత పార్టీలు.. రెండు పార్టీలు దొందూ దొందే అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేదు, బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుందని ఆయన అన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ గత పదేళ్లుగా మన్ కీ బాత్ నిర్వహిస్తున్నారని, అనేక సామాజిక సమస్యల మీద మోడీ మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. అమ్మను మించిన దైవం లేదు.. అమ్మ పేరు మీద ఒక మొక్కను పెట్టాలని మోడీ పిలుపునిచ్చారని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను పెట్టి భూమిని కాపాడాలని పిలుపు అని ఆయన అన్నారు.

# ఫలితాలు ప్రధానికి నైతిక ఓటమే

### దేశాభివృద్ధి చేయకున్నా ప్రధానిగా కొనసాగుతున్నారు

### మోదీపై సోనియా గాంధీ ఫైర్

న్యూఢిల్లీ: ఎన్‌డీఏ కూటమికి మెజారిటీ తగ్గిస్తూ తాజా లోక్‌సభ ఎన్నికల్లో వెలువడిన ప్రజాతీర్పు ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ, నైతిక ఓటమికి నిదర్శనమని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ విమర్శించారు. ఒక జాతీయ పత్రికలో రాసిన సంపాదకీయంలో మోదీ, ఎన్‌డీఏ ప్రభుత్వంపై సోనియా విమర్శలు సంధించారు. '' ఎన్నికల ప్రచారంవేళ తానొక దైవాంశ సంభూతుడిని అన్నట్లు స్వయంగా ప్రకటించుకుని 400 సీట్ల ఖాయమని భ్రమలో గడిపిన ప్రధాని మోదీకి జూన్ 4న వెల్లడైన ఫలితాలు ప్రతికూల సంకేతాలు చూపించాయి. విభజన, విద్వేష రాజకీయాలు, మోదీ పరిపాలనా విధానాలను ప్రజలు తిరస్కరిస్తున్నట్లు నాటి ఫలితాల్లో వెల్లడైంది. ఏకాభిప్రాయం ఉండాలని మోదీ వల్లెవేస్తారుగానీ ఆచరణలో అవేం ఉండవు. స్పీకర్ ఎన్నికలు ఇందుకు తార్కాణం. డెప్యూటీ స్పీకర్ పదవి విషయంలో విపక్షాల సహేతుక విజ్ఞాపనను పట్టించుకుంటే స్పీకర్ ఎన్నిక విషయంలో ప్రభుత్వానికి మేం సంపూర్ణ మద్దతు ఇస్తామని 'ఇండియా' కూటమి స్పష్టంచేసింది. అయినాసరే మోదీ వైఖరి మారలేదు. 17వ లోక్‌సభలోనూ డెప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు కేటాయించలేదు" అని అన్నారు.

#### అంతటి మెజారిటీ మోదీ సర్కార్‌కు రాలేదు

''రాజ్యాంగంపై ఎన్‌డీఏ దాడి అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే లోక్‌సభ తొలి సెషన్‌లోనే ఎమర్జెన్సీ అంశాన్ని మోదీ సర్కార్ పదేపదే ప్రస్తావించింది. పార్టీలకతీతంగా, పక్షపాతరహితంగా వ్యవహరించాల్సిన స్పీకర్ కూడా అదే బాటలో పయనిస్తూ 'ఎమర్జెన్సీ'పై తీర్మానం చదవడం దిగ్భ్రాంతికరం. నాటి ఎమర్జెన్సీకి కారణమైన ఇందిరాగాంధీని ఆనాడు ప్రజలు తిరస్కరించినా తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో ఆమెకు ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. భారీ మెజారిటీతో గెలిపించారు. అంతటి మెజారిటీ మోదీ సర్కార్‌కు కూడా రాలేదు" అని సోనియా అన్నారు.

#### ఆ మూడు చట్టాల అమలు నిలిపేయాలి

''పార్లమెంట్‌లో దారుణమైన భద్రతావైఫల్యాన్ని ఎలుగెత్తిచాటినందుకు అక్రమంగా ఇరుసభల్లో 146 మంది విపక్ష సభ్యులను బహిష్కరించారు. వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే కీలకమైన మూడు నూతన నేర బిల్లులను ఎలాంటి చర్చ జరపకుండానే ఏకపక్షంగా చట్టాలుగా ఆమోదింపజేసుకున్నారు. బిల్లులను సంస్కరించాల్సిఉందని, చర్చ జరగాలని ఎందరో న్యాయకోవిదులు మొత్తుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే వీటిపై సమగ్ర చర్చ జరగాలి. అప్పటిదాకా ఈ నేర చట్టాల అమలును తాత్కాలికంగా నిలిపేయాలి" అని సోనియా అన్నారు.

#### నీట్ లీకేజీలపై ప్రధాని మాట్లాడరా

''లక్షలాది మంది యువత భవిష్యత్తును ఛిద్రం చేస్తూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఉదంతం వెలుగుచూస్తే మోదీ మాట్లాడరా? పరీక్ష పే చర్చా అంటూ తరచూ విద్యార్థులతో మాట్లాడే మోదీ ఈసారి ఎందుకు అదే విద్యార్థులకు మరోసారి పేపర్ లీక్ కాబోదని భరోసా ఇవ్వలేకపోతున్నారు? దారుణ నిర్లక్ష్యానికి విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలి. ఎన్‌సీఈఆర్‌టీ, యూజీసీ, విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలు గత పదేళ్లలో ఎంతగా పడిపోయాయో ఇట్టే అర్థమవుతోంది" అని అన్నారు.

# సైనిక విన్యాసాల్లో తీవ్ర విషాదం

### తూర్పు లద్దాఖ్‌లో ఎల్ఏసీ సమీపంలో నదిలో మునిగిన యుద్ధట్యాంకు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి ఐదుగురు జవాన్ల దుర్మరణం

### మృతుల్లో తెలుగు సైనికుడు, జేసీఓ ముత్తముల రామకృష్ణారెడ్డి

పదవీ విరమణకు ఆరు నెలల ముందు మృత్యువాత

లేహ్/రాచర్ల: సైనిక విన్యాసాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యుద్ధ ట్యాంకుతో నదిని దాటుతుండగా హఠాత్తుగా వరద పోటెత్తడంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జూనియర్ కమిషన్డ్ అధికారి(జేసీఓ) ముత్తముల రామకృష్ణారెడ్డి సహా ఐదుగురు జవాన్లు మృత్యువాత పడ్డారు. తూర్పు లద్దాఖ్‌లో భారత్-చైనా సరిహద్దు వాస్తవ్యాదీన రేఖ(ఎల్ఏసీ) సమీపంలోని షియోక్ నదిలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంట సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు సైనికాధికారులు వెల్లడించారు. లేహ్ నుంచి 148 కిలోమీటర్ల దూరంలోని మందిర్ మోర్ఫ్ వద్ద భారత సైన్యం విన్యాసాలు చేపట్టింది. ఈ విన్యాసాల్లో భాగంగా జవాన్లు యుద్ధ ట్యాంకులు నడుపుతూ షియోక్ నదిని దాటుతుండగా, టి-72 ట్యాంకు నదిలో ఇరుక్కుపోయింది. ఇంతలో ఎగువ ప్రాంతం నుంచి ఆకస్మికంగా వరద పోటెత్తింది. నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగిపోయింది. క్షణాల వ్యవధిలోనే టి-72 ట్యాంకు నీట మునిగిపోయింది. యుద్ధ ట్యాంకుపై ఉన్న ఐదుగురు సైనికులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగినప్పటికీ నదిలో వరద ఉధృతి అధికంగా ఉండడంతో జవాన్లను రక్షించలేకపోయాయి. నదిలో ఐదుగురి మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఐదుగురు జవాన్లు తూర్పు లద్దాఖ్ దౌలత్ బేగ్ ఓల్డీ మిలటరీ బేస్‌లోని 52 ఆర్మర్డ్ రెజిమెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. విన్యాసాల్లో పాల్గొంటూ దుర్దృష్టవశాత్తూ మరణించారు. ఈ సైనిక శిబిరం చైనా సరిహద్దుకు అత్యంత సమీపంలోఉంది. ఎగువ ప్రాంతాల్లో మంచు కరిగిపోవడం వల్లే షియోక్ నదిలో వరద ప్రవాహం హఠాత్తుగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. దేశ రక్షణపరంగా వ్యూహాత్మకంగా కీలకమైన దెప్‌సాంగ్ ప్రాంతంలో ఈ నది ప్రవహిస్తోంది.

తూర్పు లద్దాఖ్‌లో సైనిక విన్యాసాల్లో ప్రాణాలు కోల్పోయిన ముత్తముల రామకృష్ణారెడ్డి(47) స్వగ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం కాలువపల్లె. ఆయన భారత సైన్యంలో 30 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరిలో రామకృష్ణారెడ్డి పదవీ విరమణ చేయాల్సి ఉందని గ్రామస్థులు తెలిపారు. ఆయనకు భార్య ఉమాదేవి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుల చదువుల కోసం ఉమాదేవి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. రామకృష్ణారెడ్డి మృతదేహం ఆదివారం సాయంత్రం కాలువపల్లెకు చేరుకోనున్నట్లు స్థానికులు చెప్పారు. రామకృష్ణారెడ్డి మరణ వార్త తెలిసిన వెంటనే హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ఆయన భార్య ఉమాదేవి, కుమారులు కాలువపల్లెకు బయలుదేరారు.

#### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాజ్‌నాథ్ సింగ్

వాస్తవ్యాదీన రేఖ సమీపంలో ఐదుగురు సైనికులు మరణించడం పట్ల రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక సంతాపం ప్రకటించారు.

# తొలి రౌండ్ ట్రంప్‌దేనా!



లాంఛనంగానైనా కరచాలనాల్లేవు. మర్యాదకైనా చిరునవ్వుల్లేవు. అసలు ఒకరివైపు ఒకరు చూసుకున్న క్షణాలే లేవు. శుక్రవారం దాదాపు 90 నిమిషాలపాటు సాగిన అమెరికా అధ్యక్ష అభ్యర్థుల తొలి సంవాదం అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌లపై ఇప్పటికే ప్రజానీకంలో పాతుకుపోయిన అభిప్రాయాలను మరింత దృఢపరిచింది. బైడెన్ తన విజయాలను ఘనంగా చాటలేరు. ట్రంప్ కన్నార్పకుండా అబద్ధాలు వల్లించటం మానుకోలేరు. వృద్ధాప్య ఛాయలు తనలో మచ్చుకైనా లేవని చాటేందుకు 81 యేళ్ల బైడెన్ తాపత్రయపడితే... న్యాయస్థానం తనను అపరాధిగా నిర్ధారించినా ఆత్మవిశ్వాసం మచ్చుకైనా సడల్లేదన్న అభిప్రాయం కలిగించేందుకు 78 యేళ్ల ట్రంప్ తంటాలుపడ్డారు. చిత్రమేమంటే - ఈ అంశాల్లో ఇద్దరికిద్దరూ విఫలమయ్యారు. బైడెన్‌కి ఇప్పటికే ఉన్న పాయింట్లు ఇంకా తగ్గగా... ట్రంప్ కాస్త మెరుగుపడిన మాట నిజమే అయినా అనుకున్నంతగా లేదు. 1960లో అధ్యక్ష పదవికి పోటీపడిన జాన్ ఎఫ్ కెనెడీ, రిచర్డ్ నిక్సన్‌లతో ప్రారంభమైన ఈ సంవాదం ఇంత పేలవంగా సాగిన సందర్భాలు ఎప్పుడూ లేవన్నది విశ్లేషకుల మాట. వచ్చే సెప్టెంబర్ 10న జరగబోయే రెండో సంవాదం సమయానికైనా బైడెన్ మెరుగుపడతారో లేదోనన్న దిగులు డెమాక్రటిక్ పార్టీని నిలువెల్లా వణికిస్తుండగా, రిపబ్లికన్ పార్టీ మాత్రం కులాసాగా సేదతీరుతోంది. బైడెన్ వంటి బలహీనుడు ప్రత్యర్థిగా ఉన్నప్పుడు ఇక చింత ఎందుకన్నది దాని భావన కావొచ్చు. ట్రంప్‌ను మించిన గెలుపు గుర్రం లేదని ఆ పార్టీ ఎప్పుడో నిర్ణయానికొచ్చింది. అధ్యక్ష అభ్యర్థుల సంవాదంలో మన మాదిరిగా అరుపులూ, కేకలూ ఉండవు. ఎదురుగా జేజేలుకొట్టే అభిమానులూ ఉండరు. ఒకరి ప్రసంగాల్లోకి ఒకరు చొరబడే సంస్కృతి కూడా లేదు. ప్రత్యర్థి చెప్పింది పూర్తిగా విని దీటైన, సహేతుకమైన జవాబు చెప్పగలిగినవారికి మద్దతు పెరుగుతుంది. కానీ ఇద్దరికీ అది పట్టలేదు. అడిగిన ప్రశ్నల్ని దాటేసే ట్రంప్ తీరు బుల్‌డోజర్‌ని మరపిస్తే, బైడెన్‌కు మాట పెగలడమే కష్టమైనట్టు కనబడింది. ట్రంప్ సంధించిన ప్రశ్నలకు జవాబివ్వటంతో మొదలుపెట్టినా... హఠాత్తుగా సంబంధంలేని మరో అంశంలోకి వెళ్లి బైడెన్ అయోమయంలో పడిన సందర్భాలు అనేకం. ట్రంప్‌లో గతానికి మించిన మూర?త్వం మూర్తీభవించివున్నదని, ఆయన్ను ఎన్నుకుంటే దేశం ప్రమాదంలో పడుతుందని చెప్పటం బైడెన్ ఉద్దేశం. కానీ అది సమర్థవంతంగా చెప్పలేకపోయారు. 2020 నాటి సంవాదం స్థాయిలోనైనా మాట్లాడలేకపోయారు. తన హయాంలోని వైఫల్యాలను కప్పిపుచ్చటమేకాదు... బైడెన్ విజయాలను మరుగుపరచటంలో ట్రంప్ విజయం సాధించారు. వేరే దేశాల ఎన్నికలు ఎవరికీ పెద్దగా పట్టవు. కానీ ప్రపంచాన్నే శాసించే అమెరికాలో జరిగే ప్రతిదాన్నీ జాగ్రత్తగా గమనిస్తారు. యూరప్ ఖండం మొదలుకొని ఉత్తర కొరియా వరకూ అందరూ ఆసక్తి కనబరుస్తారు. సహజంగానే ఉక్రెయిన్‌లో రష్యా... గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాలూ, నాటోతో సంబంధాలూ, ప్రపంచంలో అమెరికా పరువు ప్రతిష్ఠలూ చర్చకొచ్చాయి. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థ, వలసలు, ద్రవ్యోల్బణం, అబార్షన్లు సైతం ప్రధాన భాగం ఆక్రమించాయి. పుతిన్‌ను ప్రోత్సహించింది నువ్వంటే నువ్వని పరస్పరం ఆరోపణలు చేసుకోవటం ఆసక్తి కలిగించే అంశం. యూరప్ దేశాలు నాటో వ్యయంలో తమ వాటా చెల్లించకపోతే సంస్థనే మూసేస్తానని ట్రంప్ బెదిరించటం పరోక్షంగా పుతిన్‌ను సమర్థించినట్టేనని బైడెన్ వాదించగా... అసలు ఉక్రెయిన్‌పై దాడికి పురిగొల్పిందే బైడెన్ అని ట్రంప్ ఎదురు దాడి చేయటం గమనించదగ్గది. అఫ్గాన్ నుంచి వైదొలగే క్రమంలో జరిగిన భంగపాటే పుతిన్‌కు ధైర్యాన్నిచ్చిందని ఆయన దబాయించారు. ఉక్రెయిన్‌కు నిధుల వరద పారిస్తూపోతే ప్రజలను మరింత కుంగదీస్తుందన్నది ట్రంప్ వాదన. అయితే ఇజ్రాయెల్ విషయంలో ఇద్దరిదీ ఒకే మాట! కాకపోతే ఆ దేశానికి అన్నివిధాలా మద్దతిస్తున్నామని బైడెన్ అంటే... అదింకా సరిపోదన్నది ట్రంప్ ప్రత్యుత్తరం. యూదు వోటర్లు గణనీయంగా ఉండటంవల్లే ఇలా ఒకరిని మించి ఒకరు ప్రేమ ఒలకబోశారు. పైగా బైడెన్ పాలస్తీనీయుడిగా మారారని ట్రంప్ ఆరోపించారు. బైడెన్ మెతకదనం ఆసరా చేసుకుని వేరే దేశాల ప్రభుత్వాలు జైళ్లు, పిచ్చాసుపత్రులు ఖాళీ చేయించి అందరినీ అమెరికా పంపుతున్నారనడంలోని అంతరార్థం శ్వేత జాతి వోటర్లను ప్రసన్నం చేసుకునేందుకే! దేశంలో ద్రవ్యోల్బణం క్రమేపీ తగ్గుతున్నా అల్పాదాయ, మధ్యాదాయ వర్గాలను ఇంకా వేధిస్తూనే వుంది. అయితే మాంద్యం బెడద తొలగింది. ఉపాధి అవకాశాలు పెరిగాయి. ధరలూ తగ్గాయి. కానీ వీటిని బైడెన్ గట్టిగా చెప్పలేకపోగా, కార్మికవర్గం సమస్యల్లో ఉందన్న ట్రంప్ వాదనతో ఏకీభవించారు. ట్రంప్ హయాంలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిన వైనాన్ని అందరికీ గుర్తు చేయటంలో బైడెన్ విజయం సాధించారు. అబార్షన్‌కు వాడే మాత్రకు తాను వ్యతిరేకం కాదని ట్రంప్ చెప్పక తప్పలేదు. ఇది మహిళల ఘనవిజయం. ప్రత్యర్థితో గంటన్నరపాటు వాగ్యుద్ధానికి తలపడినప్పుడు ఏదో ఒక సమయంలో ఓటమి ఎదురయ్యే పరిస్థితి రావొచ్చు.

కానీ తొలి పది నిమిషాలూ నిబ్బరంగా లేనివారు ఓటమి నుంచి తప్పించుకోలేరంటారు. సంవాదంలో బైడెన్‌కు అదే జరిగింది. ఆయన ప్రసంగం తడబాట్లతో మొదలైంది. చాలాసార్లు సణుగుడుగా మిగిలిపోయింది. ట్రంప్ అడుగుతున్నప్పుడు నోరు తెరుచుకుని ఉండటం కూడా వీక్షకులను నిర్ఘాంతపరిచింది. మొత్తానికి తొలి రౌండ్‌లో ట్రంప్‌దే పైచేయి.